జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




రంగారెడ్డి    శనివారం 8 మార్చి 2025    సంపుటి : 15    సంచిక : 186    వెల: రూ.5    పేజీలు: 08    RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI    http://www.prajajyothinews.com    Mail: prajajyothidaily@gmail.com

## వివేకా హత్యకేసులో సాక్షి రంగన్న మృతిపై

# అనుమానాలు

- వాచ్ మన్ రంగన్న మృతిపై అనుమానాలు
- వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు
- వివేకా హత్య కేసులో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న వాచ్ మన్ రంగన్న
- ఊపిరితిత్తుల వ్యాధితో తన భర్త మరణించాడని రంగన్న భార్య వెల్లడి
- ఇవాళ కేబినెట్ భేటీ అనంతరం, రంగన్న మృతిపై మంత్రివర్గంలో చర్చ
- గతంలో పరిటాల హత్య కేసులోనూ సాక్షులు ఇలాగే మరణిస్తూ వచ్చారన్న చంద్రబాబు
- మంత్రి వర్గ సమావేశంలో చర్చ అనంతరం సీఎం చంద్రబాబు



**ప్రజాజ్యోతి అమరావతి**

మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో సాక్షి, ఆయన ఇంటి వాచ్‌మెన్ రంగన్న మృతిపై అనుమానాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. మంత్రివర్గ సమావేశం అనంతరం మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ప్రత్యక్ష సాక్షి వాచ్‌మెన్ రంగన్న మృతిపై సుదీర్ఘ చర్చ జరిగింది. వివేకా హత్యకేసుసాక్షులు ఒక్కొక్కరుగా చనిపోతున్న అంశంపై దాదాపు గంటపాటు చర్చ జరిగింది. రంగన్నను పోలీసులే చంపారంటూ తొలుత వార్తలు రావడంపై మంత్రివర్గంలో అనుమానాలు వ్యక్తమయ్యాయి. వాచ్‌మెన్ మతి వెనుక ఉన్న అనుమానాలను డీజీపీ హరీష్ కుమార్ గుప్త మంత్రులకు వివరించారు. అనుమానాస్పద మృతేనని పోలీసుల విచారణలోనూ నిర్ధరణ అయిందన్నారు. ఈ సందర్భంగా సీఎం స్పందిస్తూ.. జగన్ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని పదేపదే చెబుతూ వస్తున్నానని గుర్తు చేశారు. పరిటాల రవి హత్యకేసులోనూ సాక్షులు ఇలానే చనిపోతూ వచ్చారని పేర్కొన్నారు. వివేకా హత్య రోజున జగన్, భారతిని పులివెందులకు తీసుకొచ్చిన డ్రైవర్ మతిపై కూడా చర్చ జరిగింది. వివేకా హత్యకేసుకు - మిగతా3లో



## ఏపీలో భారీ పెట్టుబడులకు

# టాటా పవర్ ఆసక్తి

- మంత్రి నారా లోకేశ్ సమక్షంలో టాటా పవర్, ఏపీ ప్రభుత్వం మధ్య ఎంవోయూ
- ఒప్పందంపై సంతకాలు చేసిన ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు, టాటా పవర్ ప్రతినిధులు
- రాష్ట్రానికి రానున్న రూ.49 వేల కోట్ల పెట్టుబడులు
- చంద్రబాబు విజన్ కు అనుగుణంగా ఎంవోయూ చేసుకున్నామన్న లోకేశ్

**ప్రజాజ్యోతి అమరావతి**

టాటా పవర్ అనుబంధ సంస్థ టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల అభివృద్ధికి సహకా రం, కొత్త అవకాశాలను అన్వేషణకు ఏపీ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. నేడు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో టాటా రెన్యువబుల్ ఎనర్జీ, ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం - మిగతా3లో

## డీలిమిటేషన్‌పై రాజుకుంటున్న నిప్పు



- ఏడు రాష్ట్రాల సీఎంలకు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ లేఖ
- డీలిమిటేషన్ అంశంపై దక్షిణాది రాష్ట్రాల్లో అసంతృప్తి
- ఇప్పటికే బాహాటంగా వ్యతిరేకిస్తున్న స్టాలిన్
- డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా తమతో కలిసి పోరాడాలని ఆయా రాష్ట్రాలకు పిలుపు
- ఈ నెల 22న చెన్నైలో జాయింట్ యాక్షన్ సమావేశం
- వైసీపీ, బీఆర్ఎస్‌లకు కూడా ఆహ్వానం



## చేనేత సొసైటీల అవకతవలపై విచారణ

### రూ.120 కోట్లతో ఎన్ఆర్ఎల్ఎం పథకం అమలు

### అసెంబ్లీలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత

**ప్రజాజ్యోతి అమరావతి**

అనంతపురం చేనేత సహకార సంఘాల్లో చోటుచేసుకున్న అవకతవకలపై ప్రభుత్వం విచారణ చేపట్టిందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాష్ట్రంలో చేనేతలు అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. గురువారం ఏపీ అసెంబ్లీలో చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై సభ్యులు అడిగిని ప్రశ్నలకు మంత్రి సవిత సమాధానమిచ్చారు. చేనేతల అభివద్ధికి 2014%-%19 నాటి పథకాలను మరోసారి అమలు చేయనున్నట్లు తెలిపారు. నేషనల్ రూరల్ లైవ్లీ మిషన్ లో భాగంగా - మిగతా3లో

# పవన్‌కు అవగాహన లేదు

- కూటమి నుంచి బయటకు రావాలి: బొత్స
- శాసనమండలి వేదికగా వాస్తవాలను వివరిస్తుంటే టీడీపీ వాళ్లు జీర్ణించుకోలేకపోతున్నారు
- ఎన్నికల ముందు చంద్రబాబు సంపద సృష్టిస్తామన్నారు కదా?. మరి ఇప్పుడు ఏమైంది మీ సంపద సృష్టి
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అస్సలు అవగాహన లేదు
- ప్రతిపక్ష హెూదా మా హక్కు. సంఖ్యాపరంగా తమకే సీట్లు ఎక్కువ వచ్చాయని పవన్ అంటున్నారు
- మాకు ప్రతిపక్ష హెూదా ఇవ్వనప్పుడు.. పవన్ కూటమి నుంచి బయటికి రావాలి



**ప్రజాజ్యోతి అమరావతి**

ఏపీ శాసనమండలి వేదికగా వాస్తవాలను వివరిస్తుంటే టీడీపీ వాళ్లు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణ. ఎన్నికల ముందు చంద్రబాబు సంపద సృష్టిస్తామన్నారు కదా?. మరి ఇప్పుడు ఏమైంది మీ సంపద సృష్టి అని ప్రశ్నించారు. ఇదే సమయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అస్సలు అవగాహన లేదు. ప్రతిపక్ష హెూదా మా హక్కు. సంఖ్యాపరంగా తమకే సీట్లు ఎక్కువ వచ్చాయని పవన్ అంటున్నారు. మాకు ప్రతిపక్ష హెూదా ఇవ్వనప్పుడు.. పవన్ కూటమి నుంచి బయటికి రావాలి.. అని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీ బొత్స మాట్లాడుతూ.. బడ్జెట్ ప్రసంగంపై నేను మాట్లాడాను. మేము ప్రజల తరపున మాట్లాడుతున్నాం. ప్రజల కోసం ప్రశ్నించాల్సిన బాధ్యత మాపై ఉంది కాబట్టే నిలదీస్తున్నాం. - మిగతా3లో



## ఒడిశా అసెంబ్లీలో రచ్చ

- బీజు పట్నాయక్‌కు అగౌరవంపై బీజేడీ ఆగ్రహం
- బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- బీజు పట్నాయక్ విగ్రహం వద్ద బీజేడీ ఎమ్మెల్యేలు నిరసన
- అలాగే బీజేపీ పాలనలో మహిళలకు భద్రత లోపించినట్లు కాంగ్రెస్ సభ్యులు ఆరోపణ

# మూడు నెలల్లోనే స్పష్టత

- టీడీఆర్ బాండ్లపై మంత్రి నారాయణ
- బాండ్ల అక్రమాలపై విజిలెన్స్, సీఐడీ విచారణ
- నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటాం
- గత ప్రభుత్వంలో టీడీఆర్ బాండ్లలో భారీగా అవకతవకలు
- ప్రస్తుతం రాష్ట్రంలో 965 టీడీఆర్‌లు, విశాఖలో 266 టీడీఆర్‌లు పెండింగ్‌లో ఉన్నాయి



**ప్రజాజ్యోతి అమరావతి**

విశాఖలో టీడీఆర్ బాండ్ల అక్రమాలపై విజిలెన్స్, సీఐడీ విచారణ జరుగుతోందని.. నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ తెలిపారు. శుక్రవారం ఏపీ శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో టీడీఆర్ బాండ్లపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వంలో టీడీఆర్ బాండ్లలో భారీగా అవకతవకలు జరిగాయని.. ఒక్క విశాఖలోనే కాదు తణుకు, తిరుపతిలో కూడా అక్రమాలు చేశారని చెప్పారు. తణుకులో రూ.63.24 కోట్ల విలువ ఉన్న చోట రూ.754 కోట్లకు బాండ్లు జారీ చేశారని తెలిపారు. రూరల్ ఏరియాలో భూమి తీసుకుని పట్టణంలో ఉన్న ఇంటి వాల్యూతో బాండ్లు ఇచ్చారన్నారు. తిరుపతిలో రూ.170.99 కోట్లకు 29 బాండ్లు జారీ చేశారని అన్నారు. గత ప్రభుత్వంలో అక్రమాలు - మిగతా3లో

# ఒడిశా అసెంబ్లీలో రచ్చ..



**భువనేశ్వర్:** ఒడిశాలో రెండో దశ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు గందరగోళంతో ప్రారంభమయ్యాయి. మాజీ సీఎం బీజు పట్నాయక్ పట్ల అగౌరవం, మహిళల భద్రత అంశాలపై ప్రతిపక్షాలు నిరసన తెలిపాయి. బీజేడీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు స్పీకర్ వెల్‌లోకి దూసుకొచ్చేందుకు ప్రయత్నించారు. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 1993 నుంచి మార్చి 5న మాజీ సీఎం బీజు పట్నాయక్ జయంతిని పంచాయతీ రాజ్ దివస్‌గా ఒడిశాలో నిర్వహిస్తున్నారు. ఆ రోజును అధికారిక సెలవుగా పాటించేవారు. కాగా, సీఎం మోహన్ చరణ్ మాఝీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం దీనిని మార్చింది. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా ఏప్రిల్ 24న పంచాయతీ రాజ్ దివస్ నిర్వహించాలని నిర్ణయించింది. అలాగే మార్చి 5న సెలవును కూడా రద్దు చేసింది. ఈ మేరకు ఉత్తర్వును ప్రభుత్వం జారీ చేసింది. ఈ నేపథ్యంలో బీజు పట్నాయక్‌ను అగౌరవపర్చడంపై బీజేడీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఆ పార్టీ ఎమ్మెల్యేలు సభలో డిమాండ్ చేశారు. ప్లకార్డులు ప్రదర్శించి నిరసన చేపట్టారు. మరోవైపు బీజేడీ ఎమ్మెల్యే అధిరాజ్ పాణిగ్రాహి, సీనియర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే తారాప్రసాద్ బహినిపతి స్పీకర్ పోడియం వద్దకు దూసుకెళ్లారు. మైక్ లాక్కొనేందుకు ప్రయత్నించారు. దీంతో సభలో గందరగోళం చెలరేగడంతో రెండుసార్లు వాయిదా పడింది. అనంతరం బీజు పట్నాయక్ విగ్రహం వద్ద బీజేడీ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. అలాగే బీజేపీ పాలనలో మహిళలకు భద్రత లోపించినట్లు కాంగ్రెస్ సభ్యులు ఆరోపించారు. అసెంబ్లీ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద వారు నిరసన చేపట్టారు.

# డీలిమిటేషన్‌పై రాజుకుంటున్న నిప్పు

**న్యూఢిల్లీ :** లోక్ సభ స్థానాల పునర్ విభజన (డీలిమిటేషన్) అంశం దక్షిణాది రాష్ట్రాల్లో కాక పుట్టిస్తోంది. డీలిమిటేషన్ జరిగితే దక్షిణ భారతదేశంలో లోక్ సభ సీట్ల సంఖ్య తగ్గుతుందని.... జనాభా ఎక్కువగా ఉండే ఉత్తరాది రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాల సంఖ్య పెరుగుతుందని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ డీలిమిటేషన్ కు ససేమిరా అంటున్నారు. తమిళనాడులో కొత్త జంటలు వీలైనంత త్వరగా పిల్లలు కనాలని ఆయన పిలుపునిచ్చారు. తద్వారా తమిళనాడు జనాభా పెరిగితే, డీలిమిటేషన్ లో లబ్ధి కలుగుతుందన్నది స్టాలిన్ ఆలోచన. ఈ క్రమంలో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది.

వచ్చే ఏడాది లోక్‌సభ పునర్విభజన జరగనుంది. అలాంటి వేళ తమిళనాడు సీఎం, డీఎంకే అధినేత ఏంకే స్టాలిన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులోభాగంగా నియోజకవర్గాల పునర్విభజనపై జేఏసీ ఏర్పాటు చేయాలని ఆయన భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై వివిధ రాష్ట్ర ముఖ్యమంత్రులు, మాజీ సీఎంలకు సీఎం స్టాలిన్ శుక్రవారం లేఖ రాశారు. ఈ జేఏసీలో తమ పార్టీ అభ్యర్థులను సూచించాలని ఆ లేఖలో సీఎంలు, మాజీ సీఎంలకు ఆయన సూచించారు. అలాగే మార్చి 22 వ తేదీ చెన్నయిలో ఈ జేఏసీ తొలి సమావేశం జరగనుందని ఆ లేఖలో సీఎం స్టాలిన్ స్పష్టం చేశారు. అదే విధంగా ఈ సమావేశానికి హాజరు కావాలని ఆ లేఖలో వారికి సీఎం స్టాలిన్ విజ్ఞప్తి చేశారు. ఏపీ, తెలంగాణ, కేరళ, కర్నాటక, పశ్చిమబెంగాల్, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులకు ఆయన ఈ లేఖలు రాశారు.



లోక్‌సభ స్థానాల పునర్విభజనతో దక్షిణాదిలో ఆ స్థానాల సంఖ్య తగ్గనున్నాయని.. అలాగే ఉత్తరాధిలో వాటి సంఖ్య గణనీయంగా పెరగనున్నాయంటూ ఓ ప్రచారం అయితే వాడి వేడిగా సాగుతోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మరోవైపు తమిళనాడులో ప్రస్తుతం 39 లోక్‌సభ స్థానాలు ఉన్నాయని.. పునర్విభజన అనంతరం వాటి సంఖ్య 31కి చేరుతోందంటూ సీఎం స్టాలిన్ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ క్రమంలో తమిళనాడు 8 లోక్ స్థానాలను0 కొల్పోనుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందులోభాగంగా మార్చి తొలి వారంలో ఈ అంశంపై చర్చించేందుకు చెన్నయిలో అఖిల పక్ష సమావేశాన్ని ఆయన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలు హాజరయ్యాయి. కానీ బీజేపీ మాత్రం ఈ సమావేశానికి డుమ్మా కొట్టిన విషయం విధితమే.

డీలిమిటేషన్ అంశంపై ఏడు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సీఎం స్టాలిన్ లేఖ రాశారు. పార్లమెంటు నియోజకవర్గాల పునర్ విభజనకు వ్యతిరేకంగా తమతో కలిసి పోరాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, పంజాబ్ రాష్ట్రాలకు లేఖ రాశారు. మార్చి 22న చెన్నైలో జరిగే సంయుక్త కార్యాచరణ సమావేశానికి ఆయా రాష్ట్రాల సీఎంలను ఆహ్వానించారు. ఈ జాయింట్ యాక్షన్ సమావేశానికి రావాలంటూ ఏడు రాష్ట్రాల విపక్ష నేతలకు కూడా స్టాలిన్ ఆహ్వానం పలికారు. స్టాలిన్ నుంచి ఆహ్వానం అందుకున్న పార్టీల్లో వైసీపీ, బీఆర్ఎస్ కూడా ఉన్నాయి. కేవలం రాజకీయ సంస్థలుగా కాకుండా... ప్రజల భవిష్యత్ రక్షకులుగా ఐక్యంగా నిలబడదామని పిలుపునిచ్చారు. డీలిమిటేషన్ అనేది సమాఖ్య వాదంపై కేంద్రం చేస్తున్న దాడి అని స్టాలిన్ స్పష్టం చేశారు. గతంలో ఎంతో కష్టపడి జనాభా నియంత్రణ చేపట్టిన రాష్ట్రాలకు పార్లమెంటులో హక్కులు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యానికి జరుగుతున్న ఈ అన్యాయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని స్పష్టం చేశారు.

ఇంకోవైపు సీఎం స్టాలిన్ చేసిన ఈ కీలక వ్యాఖ్యల నేపథ్యంలో ఆ మరునాడే కోయంబత్తురు పర్యటనకు వచ్చిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. పునర్విభజన అనంతరం దేశంలోని దక్షిణాది రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాల సంఖ్య తగ్గించే ప్రయత్నం అయితే ఏమీ జరగదని ఆయన కుండబద్దలు కొట్టారు. అంతేకాదు.. ప్రధాని మోదీ సైతం ఇదే అంశాన్ని పార్లమెంట్ సాక్షిగా ప్రకటన చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదీకాక మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలంటూ విభజించే ప్రయత్నం చేస్తుందంటూ గత కొద్ది రోజులుగా ఓ వాదన సాగుతోంది. అంతేకాకుండా.. ఉత్తరాదిలో లోక్ సభ స్థానాలను పెంచడం ద్వారా.. దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యతను తగ్గించే ప్రయత్నం చేస్తుందనే విమర్శలు సైతం వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం ఏంకే స్టాలిన్ ఈ కీలక నిర్ణయం తీసుకున్నారనే ఓ చర్చ అయితే సాగుతోంది.

# ధారావి పునరాభివృద్ధి ప్రాజెక్టు నిలిపివేతకు సుప్రీంకోర్టు 'నో'

**న్యూఢిల్లీ:** దేశంలోనే అది పెద్ద మురికివాడల పునరావాస కార్యక్రమంగా చేపడుతున్న ధారావి పునరాభివృద్ధి ప్రాజెక్టు నిర్మాణంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు శుక్రవారంనాడు నిరాకరించింది. అదానీ గ్రూప్‌నకు అనుకూలంగా మంబై హైకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని తోసిపుచ్చడానికి అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. పునరావృద్ధి ప్రాజెక్టు నిర్మాణంపై స్టే ఇవ్వాలని యూఏఈకి చెందిన సీలింక్ టెక్నాలజీస్ కార్పొరేషన్ ఈ పిటిషన్ వేసింది. తాము గతంలో వేసిన బిడ్‌ను తోసిపుచ్చి అదానీ ప్రాపర్టీస్ లిమిటెడ్‌కు ధారావా ప్రాజెక్టు ఇవ్వాలని మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆ సంస్థ సవాలు చేసింది. దీనిపై భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, జస్టిస్ పీవీ సంజయ్ కుమార్‌తో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ప్రాజెక్టులో రైల్వే లైన్‌కు చేర్చి డవలప్ చేయాలని ముంబై హైకోర్టు ఇచ్చిన తీర్పును ధర్మాసనం సమర్థించింది. కొన్ని రైల్వే క్వార్టర్స్ కూల్చివేతతో సహా ప్రాజెక్టుకు సంబంధించిన పనులు ఇప్పటికే మొదలయ్యాయని పేర్కొంటూ స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. దీనిపై మహారాష్ట్ర ప్రభుత్వం, అదానీ ప్రాపర్టీస్ వివరణ కోరుతూ నోటీసులు జారీచేసింది. తదుపరి విచారణ మే 25వ తేదీకి వాయిదా వేసింది. ధారావి రీడవలప్‌మెంట్ ప్రాజెక్టు కోసం రూ.7,200 కోట్లకు బిడ్ వేసిన సీలింగ్ టెక్నాలజీస్ మరో 20 పర్సంట్ పెంచేందుకు కూడా తాము సిద్ధంగా ఉన్నట్టు సుప్రీంకోర్టుకు విచారణ సందర్భంగా వివరించింది. దీంతో రివైస్ట్ బిడ్‌తో సమగ్ర అఫిడవిట్ సమర్పించాలని ధర్మాసనం సీలింగ్ టెక్నాలజీస్‌ను



ఆదేశించింది. ధారావి రీడవలప్‌మెంట్ ప్రాజెక్టు కోసం సీలింగ్ టెక్నాలజీస్ 2019లో బిడ్ వేసింది. దానిని మహారాష్ట్ర ప్రభుత్వం కేనిల్స్ చేసి, 2022లో ఫ్రెష్ టెండర్ జారీ చేసింది. అంతిమంగా అదానీ గ్రూప్‌కు ప్రాజెక్టు అప్పగించింది. ఈ నిర్ణయాన్ని ముంబై హైకోర్టు 2024లో సమర్థించింది. దీనిపై సీలింక్ టెక్నాలజీస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. కాగా, సీలింక్ బిడ్‌ను తోసిపుచ్చి ఫ్రెష్ టెండర్ జారీ చేయడం, అదానీ గ్రూప్‌కు ప్రాజెక్టు అప్పగించడాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం సమర్థించుకుంది. 2019-2022 మధ్య ఆర్థిక పరిస్థితుల్లో మార్పులు వచ్చాయని, కోవిడ్ మహమ్మారి, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, కరెన్సీ ఆటుపోట్లు, వడ్డీరేట్లు పెరగడం వంటి మార్పులు చోటుచేసుకున్నాయని చెబుతోంది.

## ఆ యూనివర్సిటీకి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు..!

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గౌరవార్థం ఆయన పేరును ఓ యూనివర్సిటీకి పెట్టారు. కర్ణాటక రాజధాని బెంగళూరులోని బెంగళూరు సెంట్రల్ యూనివర్సిటీ కి మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలని ఆ రాష్ట్ర సర్కారు నిర్ణయించింది. ఈ విషయాన్ని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్వయంగా అసెంబ్లీలో శుక్రవారం ఈ విషయాన్ని ప్రకటించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 2024 డిసెంబర్ 26న తుది శ్వాస విడిచారు. ఆయన మరణం తర్వాత దేశంలో ఒక యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టడం ఇదే తొలిసారి. బెంగళూరు సెంట్రల్ యూనివర్సిటీని 2017లో స్థాపించారు. 2024లో తన 92వ ఏట కన్ను మూసిన మన్మోహన్ సింగ్‌ను ఆధునిక ఆర్థిక సంస్కరణల రూపకర్తగా కీర్తిని సంపాదించారు. భారతదేశానికి ఆయన 13వ ప్రధానిగా పనిచేశారు. ఆయన 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా కొనసాగారు.



## ఆర్టీసీ బస్సు-లారీ ఢీ.. ఐదుగురు మృతి



**తిరుత్తణి:** తమిళనాడులోని తిరుత్తణి సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బస్సు, లారీ ఎదురెదురుగా ఢీకొనడంతో బస్సులో ప్రయాణిస్తున్న ఐదుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతిచెందారు. 8 మంది పరిస్థితి విషమంగా ఉంది. మరో 20 మందికి తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సమాచారంతో విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నేనేమీ ఆ మాజీ సీఎం మాదిరి కాను మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్



**ముంబై:** మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్?, డిప్యూటీ సీఎం ఏక్ నాథ్ షిండేల మధ్య 'వర్గపోరు'కు దాదాపు ఫుల్ స్టాప్ పడినట్లే కనబడుతోంది. ఇటీవల ఏక్ నాథ్ షిండే మాట్లాడుతూ.. తనను తేలిగ్గా తీసుకోవద్దని, మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కూల్చిన విషయాన్ని మర్చిపోవద్దనే విషయాన్ని మరిచిపోవద్దంటూ వార్నింగ్ ఇచ్చారు. ఈ విషయం ఎవరికి అర్థం కావాలో వారికి అర్థమైతే బాగుంటుందనే కూడా ఏక్ నాథ్ షిండ్ చెప్పుకొచ్చారు. తాను సీఎం ఉండగా శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ఫడ్నవీస్ ఆపేసారనే ఆరోపణల నేపథ్యంలో ఏక్ నాథ్ షిండే కాస్త ఘాటుగా స్పందించారు. అయితే దీనికి ఫడ్నవీస్ ఇంచుమించు తెరదించినట్లే కనబుడుతున్నారు. తనకెందుకు వచ్చిన గొడవో ఏమిటో అనుకున్నారో కానీ శంకుస్థాపనుల, ఆరంభించిన ఏ ప్రాజెక్టును ఆపడం లేదన్నారు ఫడ్నవీస్. గవర్నర్ కు ధన్యవాదాలు తీర్మానంలో భాగంగా మహారాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడిన ఫడ్నవీస్.. ' నేనేమీ మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రేను కాను. తలపెట్టిన ప్రాజెక్టులను ఆపిన ఘనత ఉద్ధవ్ ది. నేను అటువంటి సీఎం ను కాను అన్ని ప్రాజెక్టులు పట్టాలెక్కుతాయి. ఇందులో ఎటువంటి సందేహం లేదు. షిండే హయాంలో ఉండగా కొన్ని ప్రాజెక్టులు చేపట్టాం. అది మేమంతా(షిండే, అజిత్ పవార్) కలిసి తీసుకున్న నిర్ణయం. ఆ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లే బాధ్యత మా అందరిపైనా ఉంది' అంటూ పేర్కొన్నారు.

**మాపై ప్రజలు పెద్ద బాధ్యత ఉంచారు**

గతేడాది మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమ మహాయుతి కూటమికి భారీ సీట్లు ఇచ్చి అధికారాన్ని ఇచ్చారన్నారు. అందుచేతు ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని, బాధ్యతను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు వెళతామని, భవిష్యత్ తరాలకు మంచి చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు ఫడ్నవీస్.

## రూ. 7 కోట్ల చెక్కు బౌన్స్ కేసులో వీరేంద్ర సెహ్వాగ్ సోదరుడు అరెస్టు



భారత జట్టు మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ సోదరుడు వినోద్ సెహ్వాగ్ ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ అరెస్టు రూ. 7 కోట్ల చెక్కు బౌన్స్ కేసుకు సంబంధించి జరిగింది. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉంది. వినోద్ సెహ్వాగ్ కోర్టుకు హాజరు కావాల్సి ఉన్నప్పటికీ, ఆయన అక్కడ కనిపించలేదు. దీంతో కోర్టు అతన్ని పరారీలో ఉన్న నిందితుడిగా ప్రకటించింది. అరెస్టు అనంతరం, అతన్ని కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసు 2023లో నమోదైంది. ఢిల్లీకి చెందిన ఝల్తా ఫుడ్ అండ్ బెవరేజెస్, దాని ముగ్గురు డైరెక్టర్లు వినోద్ సెహ్వాగ్, విష్ణు మిట్టల్, సుధీర్ మల్హోత్రాపై బడ్డీకి చెందిన శ్రీనైనా ప్లాస్టిక్ కంపెనీ చెక్ బౌన్స్ కేసు దాఖలు చేసింది. శ్రీనైనా ప్లాస్టిక్ కంపెనీ న్యాయవాది వికాస్ సాగర్ మాట్లాడుతూ, జల్టా కంపెనీ తన కంపెనీకి రూ. 7 కోట్లు ఖరీదు చేసే కొంత సామగ్రిని సరఫరా చేయమని ఆర్డర్ ఇచ్చిందని తెలిపారు. ఈ మొత్తాన్ని చెల్లించడానికి, జల్టా కంపెనీ జూన్ 2018లో ఫిర్యాదుదారు కంపెనీకి ఒక్కొక్కటి కోటి రూపాయల విలువైన 7 బ్యాంక్ చెక్కులను ఇచ్చింది. కానీ అవి బ్యాంకులో నిధుల కొరత కారణంగా, ఆ ఏడు చెక్కులు బౌన్స్ అయ్యాయి. ఈ విషయాన్ని నైనా ప్లాస్టిక్ కంపెనీ నిందితుడైన జల్టా కంపెనీకి తెలియజేసింది. రెండు నెలలు గడిచినా చెక్కులు క్లియర్ కాకపోవడంతో జల్టా కంపెనీకి వ్యతిరేకంగా లీగల్ నోటీసు జారీ చేసి, 15 రోజుల్లోపు డబ్బు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే జల్టా కంపెనీ మాత్రం స్పందించలేదు. దీంతో వారిపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో వినోద్ సెహ్వాగ్ బెయిల్ పిటిషన్ మార్చి 10న విచారణకు రానుంది. ఈ కేసు పరిణామాలు వినోద్ సెహ్వాగ్ భవిష్యత్తుపై ప్రభావం చూపించవచ్చని న్యాయవాదులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం వినోద్ సెహ్వాగ్, అతని సహచరులపై న్యాయ ప్రక్రియలు కొనసాగుతున్నాయి. ఈ కేసు క్రికెట్ ప్రపంచంలో కూడా చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే వీరేంద్ర సెహ్వాగ్ భారత క్రికెట్ చరిత్రలో ఒక ప్రముఖ ఆటగాడిగా ఉన్నారు. వినోద్ సెహ్వాగ్ అరెస్టు గురించి తెలిసిన ఆయన కుటుంబ సభ్యులు షాక్ అయ్యారు. దీంతోపాటు కేసు పరిష్కారం కోసం తదుపరి చర్యలకు సిద్ధమైనట్లు సమాచారం.

# సంపాదకీయం

## పునర్విభజనపై పునరాలోచన

భారత దేశం అనేక సంస్కృతులు, భాషలు, మతాలు కలిపిన మిశ్రమ దేశం. 'భారత దేశం అంతా ఒక్కటిగా ఉంటుంది' అనే భావన ప్రాచీన కాలం నుంచీ కొనసాగుతున్నది. మన దేశం గొప్పదని, కశ్మీర్ టూ కన్యాకుమారి (ఉత్తరాన్నించి దక్షిణం వరకు) ప్రతి భారతీయుడు ఒక్కటిగా ఉంటారని గర్వంగా చెప్పుకుంటాడు. భరతమాత ముద్దు బిడ్డలమని ప్రతి ఒక్కరూ గౌరవంగా భావిస్తారు. ఇది భారతదేశంలోని అంతర రాష్ట్ర అనుబంధాన్ని, సామరస్యాన్ని చాటుతుంది. కానీ రాజకీయాలు ఈ అందమైన భావనకు ప్రతికూలంగా మారుతున్నాయా? అని చర్చ జరుగుతోంది. భారత్‌లో ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య క్రమంగా పెరిగిపోతున్న వివక్ష, రాజకీయ వర్గాల మధ్య అసమానతలు, సామాజిక శక్తి సామరస్యాన్ని భంగం చేయడంలో ఎంతగానో పాత్ర పోషిస్తున్నాయి. 8 దశాబ్దాల స్వాతంత్ర్య పోరాటం తర్వాత, ఎక్కువ మంది ఉత్తరాదివారు ప్రధాని పదవిని ఎప్పటికప్పుడు ఆక్రమించుకున్నారు. కానీ దక్షిణాది ప్రాంతం నుండి మాత్రం పివి నరసింహారావు, దేవెగౌడ వంటి ఇద్దరు ప్రధానులు మాత్రమే వచ్చిన సంగతి మనకు తెలుసు. భవిష్యత్తులో దేశ వ్యాప్తంగా డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టబోతున్నారు. ఈ ప్రక్రియ 2026లో అమలవుతుంది. ఇందులో పార్లమెంట్ సీట్ల సంఖ్య పెరిగిపోతుంది. అయితే, ఈ సీట్లు పెరిగేటప్పుడు దక్షిణాదికి తీరని అన్యాయం జరిగే అవకాశం ఉందని మేధావులు, ప్రజాస్వామ్యప్రియులు భావిస్తున్నారు. డీలిమిటేషన్ ప్రక్రియ జనాభా ప్రాతిపదికన చేపట్టబడుతోంది. దీనితో దక్షిణాది రాష్ట్రాలకు కొత్త ఎంపి సీట్లు సాధించడంలో కఠినతరం అవుతుందని చెప్పబడుతోంది.డీలిమిటేషన్ ప్రక్రియలో కొత్త ఎంపి సీట్లు జనాభా ప్రాతిపదికన కేటాయించబడతాయి. దక్షిణాది రాష్ట్రాలు జనాభాను నియంత్రించడంలో ముందంజలో ఉన్నాయి. వీటిలో మౌలిక విధానాలు, విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి రంగాలలో అధిక మెరుగుదలతో, ఉత్తరాది రాష్ట్రాల కంటే ఎంతో ముందుంది. కానీ, ఈ డీలిమిటేషన్ ప్రక్రియ ఆధారంగా, దక్షిణాది రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు లభించకపోవడం, అదే సమయంలో ఉత్తరాది రాష్ట్రాలలో సీట్లు పెరిగిపోవడం ప్రతికూలతలను సృష్టిస్తుంది.ప్రస్తుత డీలిమిటేషన్ ప్రక్రియ జనాభా ఆధారంగా పార్లమెంట్ సీట్ల కేటాయింపును తిరిగి ఏర్పాటు చేస్తుంది. ఈ ప్రక్రియను ముందే అంచనా వేసి, రెండు సంవత్సరాల క్రితం బిజెపి పాలకులు పార్లమెంట్ కొత్తభవనం నిర్మాణం ప్రారంభించారు. ఇందులో మొత్తం 888 సీట్ల పరిమాణం తో కొత్త భవనం నిర్మాణం చేపడుతూ పార్టీ తమ రాజకీయ లౌక్యాన్ని ప్రదర్శించడంలో పాల్గొన్నారని భావిస్తున్నారు. ఇది పలు ప్రశ్నల్ని కలిగిస్తోంది. డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత పార్లమెంట్‌లో మొత్తం 547 సీట్ల స్థానంలో 846 సీట్లు ఉండవచ్చని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రక్రియలో ఉత్తరాది రాష్ట్రాలకు అధిక సీట్లు కేటాయించడం జాతీయ రాజకీయ వ్యవస్థలో కాంట్రవర్సీని కలిగిస్తోంది. ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలు భారీ సంఖ్య లో సీట్లు పొందబోతున్నాయి. ఉదాహరణకు ఉత్తరప్రదేశుకు 80 నుంచి 122 సీట్లు, బీహార్‌కు 40 నుంచి 70 సీట్లు పెరిగే అవకాశం ఉంది. ఇక, దక్షిణాది రాష్ట్రాల్లో సీట్ల పెరుగుదల చాలా తక్కువగా ఉంటుందని అంచనా. తెలంగాణకు 17 –20, ఆంధ్రప్రదేశుకు 25 –28, తమిళనాడుకు 39– 41, కేరళకు 20– 19 సీట్లు తగ్గే అవకాశం ఉంది. ఈ పరిణామంలో, ఉత్తరాది రాష్ట్రాల ప్రభావం పెరిగిపోతుండగా, దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగడం మొదలవుతుంది. ఈ పరిస్థితి ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన రాజకీయ శక్తిని పెంచి, దక్షిణాది రాష్ట్రాల శక్తిని బలహీనపరుస్తుంది. ఇది శాశ్వతంగా ఉత్తరాది ఆధిపత్యాన్ని నెలకొల్పే ప్రమాదాన్ని కలిగిస్తోంది. ప్రజాస్వామ్యవాదులు ఈ పరిణామాన్ని అంగీకరించలేక పోతున్నారు. దీనిపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.1972లో ఇందిరా గాంధీ ప్రభుత్వంలో డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభమయ్యే ముందు, దీనిని వాయిదా వేసింది. ఆమె భావన ప్రకారం, జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయి. ఇక్కడ జనాభా నియంత్రణకు కీలకమైన నిర్ణయాలు తీసుకున్న కొన్ని రాష్ట్రాలు అభివృద్ధిలో ముందంజలో ఉండటంతో, ఈ విధానం అమలుచేస్తే వారి గాయాలు మరింత పెరిగిపోతాయని ఆమె అంగీకరించారు. 2001లో ప్రధానిగా ఉన్న అటల్ బిహారి వాజ్‌పేయీ కూడా దీనికి ఇలాగే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆయన కూడా ఈ డీలిమిటేషన్ ప్రక్రియను వాయిదా వేసేందుకు ప్రయత్నించారు. ఆయన అభిప్రాయ ప్రకారం, దక్షిణాది రాష్ట్రాలు అనేక రంగాలలో అభివృద్ధిని సాధించడంతో, డీలిమిటేషన్ ప్రక్రియను వారి ఆర్థిక, సామాజిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అన్యాయం చేయకుండా నిర్వహించాల్సిన అవసరం ఉంది. 2026లో జరగబోయే డీలిమిటేషన్ ప్రక్రియ ఉత్తరాది రాష్ట్రాలకు అధిక సీట్లు కేటాయించడం, దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయడం అనేది పెద్ద చర్చకు దారితీస్తుంది. ఉత్తరప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలకు సీట్లు పెరిగితే వారి రాజకీయశక్తి పెరుగుతుంది. కానీ దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గడంతో వారి ప్రభావం తగ్గిపోతుంది. ప్రజాస్వామ్యవాదులు ఈ ప్రక్రియను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇది దక్షిణాది రాష్ట్రాలను బలహీనపరిచి, ఉత్తరాది రాష్ట్రాలకు మాత్రమే అధిక శక్తి ఇవ్వడం వల్ల రాజకీయ సమతుల్యతకు ముప్పు అని అంటున్నారు. తమిళనాడుకు సీట్లు తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా డీలిమిటేషన్ ద్వారా ఒక్క సీటు కూడా తగ్గబోదని చెప్పారు. కానీ, జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ అమలు చేస్తే తమిళనాడుకు మరింత సీట్లు తగ్గే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తమవుతోందిడీలిమిటేషన్ ప్రక్రియ ఉత్తరాది రాష్ట్రాలకు అధిక సీట్లు కేటాయిస్తే, ఉత్తరాది ప్రాంతం దక్షిణాది మీద శాశ్వత ఆధిపత్యం ఏర్పడుతుందని ప్రజాస్వామ్యవాదులు హెచ్చరిస్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాల ఓట్లు, సీట్లు పెరిగితే, దక్షిణాది రాష్ట్రాల ప్రభావం తగ్గి, దేశం ఏకపక్షంగా ఒకే పార్టీ ఆధీనంలో ఉండేలా మారవచ్చని విశ్లేషిస్తున్నారు. కొంత మంది బిజెపి హిందీ బెల్ట్‌లో పట్టు పెంచుకుంటుందని కూడా అభిప్రాయపడుతున్నారు. జనాభా ఆధారంగా జరిగిన డీలిమిటేషన్, బిజెపికి లాభం చేకూర్చే అవకాశం కల్పిస్తోంది. ఉత్తరాది రాష్ట్రాలకు అధిక సీట్లు కేటాయింపుతో బిజెపి ఒకే పార్టీగా ఉత్తరాది రాష్ట్రాల్లో అధిక శక్తిని పొందవచ్చు. దీని వల్ల దక్షిణాది రాష్ట్రాలను నియంత్రించడం సులభమవుతుంది. ఇది భారతదేశ రాజకీయ వ్యవస్థలో పెద్ద మార్పును సూచిస్తుంది.ఈ డీలిమిటేషన్ ప్రక్రియ దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తే, వాటి రాజకీయ శక్తి తగ్గిపోతుంది. దక్షిణాది రాష్ట్రాలు ఈ విషయంలో తీవ్ర పోరాటం చేయాలి, ప్రజల్లో చైతన్యం పెరిగి, సమర్థవంతమైన ప్రతిస్పందన ఇవ్వడం అవసరం. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడటానికి కీలకమై ఉంటుంది. భారత దేశంలో రాజకీయాలు, ప్రజాస్వామ్యం, సమతుల్యతపై డీలిమిటేషన్ ప్రక్రియ అనేక ప్రశ్నలను తెస్తోంది. ఈ ప్రక్రియ అమలులోకి వచ్చినప్పుడు దక్షిణాది రాష్ట్రాలు మరింత బలహీనంగా మారే అవకాశం ఉంది. అలాగే ఉత్తరాది రాష్ట్రాలు అధిక శక్తిని పొందవచ్చు. దీనివల్ల భారత దేశంలో ఒక కొత్త రాజకీయ వ్యవస్థ ఏర్పడే అవకాశముంది. డీలిమిటేషన్ ప్రక్రియ భవిష్యత్తులో ఉత్తరాది– దక్షిణాది రాష్ట్రాల మధ్య రాజకీయ సమతుల్యతను భారీగా ప్రభావితం చేసే అవకాశం కలిగినది. ఉత్తరాది రాష్ట్రాలకు అధిక సీట్లు కేటాయించడం, దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాముఖ్యతను తగ్గించే దిశగా పని చేస్తుంది. ఈ పరిణామాల ప్రభావం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్రంగా ఉంటుంది. కనుక అవి ఈ అంశంపై తీవ్రం గా ఉద్యమించి, ప్రజలలో చైతన్యాన్ని పెంచుకోవడం అత్యంత అవసరమైంది.

# మహిళల హక్కుల పట్ల అవగాహన ఏదీ?



అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకుంటారు. మహిళలకు ఆర్థిక, రాజకీయ, సామాజికం సహా అనేక రంగాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడంతోపాటు, వారి హక్కుల గురించి అవగాహన కల్పించడానికి ఈ వేడుకలను జరుపుకుంటారు. అయితే వందేళ్లుగా, ఈ వేడుకలు జరుపుకుంటున్నా, నేటికీ మహిళ లు అనేక సమస్యల వలయలలో కొట్టు మిట్టా డుతునే ఉన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడానికి కార్మిక ఉద్యమం నేపద్యం ఉంది. 1908 సంవత్సరంలో మహిళలకు తక్కువ పని గంటలు, మెరుగైన ప్యాకేజీ, ఓటు హక్కు కోసం న్యూయార్క్ నగరంలో 15 వేల మంది మహిళలు భారీ ప్రదర్శన చేశారు. మహిళల ఈ డిమాండ్లకు సానుకూలమై, అమెరికాలోని సోషలిస్టు పార్టీ అధికారంలోకి వచ్చాక 1909వ సంవత్సరంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది. ఈ దినోత్సవాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిం చాలన్న ప్రతిపాదన కోపెన్‌హెగెన్ నగరంలో 1910లో జరిగిన 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్' సదస్సులో చేశారు. 17 దేశాల నుంచి ఈ సదస్సుకు హాజరైన 100 మంది మహిళలు ఏకగ్రీవంగా అంగీకరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని తొలిసారిగా 1911లో ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జ ర్లాండ్ దేశాల్లో నిర్వహించారు. 1917 యుద్ధ సమయంలో రష్యా మహిళలు "ఆహారం – శాంతి" డిమాండ్ చేస్తూ సమ్మెకు దిగారు. నాలుగు రోజుల తర్వాత అప్పటి రష్యా సామ్రాట్ నికోలస్ జా 2 సింహాసనాన్ని వదులుకోవాల్సి వచ్చింది. తాత్కాలికంగా ఏర్పాటైన ప్రభుత్వం మహిళలకు ఓటు వేసే హక్కును కల్పించిన నేపథ్యం ఉంది. మహిళలు ఈ సమ్మెకు దిగిన దినం అప్పట్లో రష్యాలో అనుసరించే జూలియన్ క్యాలెండర్ ప్రకారం ఫిబ్రవరి 23 ఆదివారం. అయితే గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం అది మార్చి 8వ తేదీ. అందుకే మార్చి 8వ తేదీన అత్య ధిక దేశాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపు కొంటున్నారు.1975వ సంవత్సరం లోనే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి అధికారికంగా నిర్వహించ టం ప్రారంభించింది. ఈ ఏడాది జరిగేది 111వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం. 2022 అంతర్జాతీయ మహిళా దినోత్సవం థీమ్: "సుస్థిరమైన రేపటి కోసం ఈ రోజు లింగ సమానత్వం"... అయితే మహిళ లపై అణచివేతలు కొనసాగు తుండడం నిత్యకృత్యాలే అవుతు న్నాయి. రాజ్యాంగం ఎన్నో హక్కు లు కల్పించినా వాటిపై అవగాహన లేక పోవడంతో మరింత అన్యా యాలకు గురవు తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెస్తున్నా ఆచరణలో సాధ్యం కాని పరిస్థితి. తమపై వివక్షను, వేధింపులను ఎదుర్కో వడానికి వారు ఎలాంటి నేరాలకు ఎలాంటి శిక్షలు ఉంటాయో మహిళా దినోత్సవం సందర్భంగా తెలుసు కోవాల్సిన అవసరం ఉంది. భారతీయ మహిళలందరికిని సమానత్వం( నిబంధన14), వివక్ష లేకుండుట (నిబంధన 15(1), సమానావకాశాలు కల్పించడం (నిబంధన16), సమాన పనికి సమాన వేతనం (నిబంధన 39(డి), వీటితో బాటు స్త్రీలకు పిల్లలకు అనుకూలంగా ప్రత్యేక నిబంధన లను అనుమతించడం (నిబంధన 15(3), మహిళల గౌరవానికి భంగం కల్గించే ఆచారాలను లేకుండా చేయడం(నిబంధన 51(ఎ) (ఇ), అంతేగాక మహిళలు చేసేపనులలో న్యాయపరమైన, మానవోచిత పరిస్థితులలో రక్షణ కల్పించడం, ప్రసూతి సమయంలో ఉపశ మనానికి (నిబంధన 42) మహిళా రిజర్వేషన్ 73వ రాజ్యంగా సవరణ ప్రకారం సదుపాయాలను అనుమ తించడం వంటి హామీలను భారత రాజ్యాంగం కల్పించింది. సెక్షన్ 100 ప్రకారం ఆత్మరక్షణ కోసం, ఒక వ్యక్తి మీద దాడి చేస్తే సదరు వ్యక్తి చనిపోయినా మీకు శిక్ష పడదు. 166(బి) సెక్షన్ ప్రకారం.. బాధితురాలికి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స ఇవ్వకపోతే సంబంధిత సిబ్బంది, యాజ మాన్యం మీద కేసు వేయవచ్చు. 228(ఏ) సెక్షన్ ద్వారా లైంగిక దాడికి గురైన మహిళ అనుమతి లేకుండా మీడియాలో ఆమె పేరు, ఫొటోలు ప్రచురించ కూడదు. అలా చేసిన పక్షంలో సదరు సంస్థపై చర్యలు తీసుకోవచ్చు. 354 సెక్షన్ ప్రకారం – స్త్రీ శరీరాన్ని లైంగిక ఉద్దేశంతో చూసినా, తాకినా, అవమాన పర్చినా, అనుమతి లేకుండా ఫొటో, వీడియో తీసినా ఈ సెక్షన్ కింద ఫిర్యాదు చేయ వచ్చు. 376 సెక్షన్ కింద18 ఏళ్ల లోపు ఉన్న యువతితో సెక్సులో పాల్గొంటే అది చట్టరీత్యా వ్యతిరేకం. ఒకవేళ ఆమె ఇష్ట ప్రకారమే చేసినా పురుషుడికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష పడుతుంది. 376 సెక్షన్ కింద వైద్యం కోసం వచ్చిన మహిళను లైంగిక వేధింపు లకు గురిచేస్తే వారిపై చర్య తీసుకు నేందుకు సెక్షన్ ఉపయోగ పడు తూ, ఈ సెక్షన్ కింద కేసు చేస్తే రెండు నెలల్లో విచారణ చేసి తీర్పు ఇవ్వాలి. భార్య ఉండగా.. మరో పెళ్లి చేసుకుంటే 494 సెక్షన్ ప్రకారం అతని మీద కేసు నమోదు చేయవచ్చు. కేసు రుజువైతే ఏడేళ్ల జైలు శిక్ష పడుతుంది. 498(ఏ) సెక్షన్– ఓ వివాహితను ఆమె భర్త కానీ, భర్త బంధువులు కానీ శారీర కంగా, మానసికంగా, హింసించినా, అందుకు ప్రేరేపించినా, ప్రోత్సహిం చినా ఈ సెక్షన్ కింద కేసు వేయ వచ్చు. కనీసం మూడేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించ బడుతుంది. 509 సెక్షన్ – మహిళ లతో అవమానంగా మాట్లాడినా, సైగలు చేసినా, అసభ్యకర వస్తువు లను ప్రదర్శించినా ఈ చట్టం ప్రకారం శిక్షకు అర్హులు. ఒంటరిగా ఉన్నప్పుడు అసభ్యకరంగా పాటలు పాడుతూ, శబ్దాలు చేస్తూ ఎవరైనా ఇబ్బంది పెడితే సెక్షన్ 294 ప్రకారం వారిపై ఫిర్యాదు చేయవచ్చు. కనీసం మూడు నెలలకు తగ్గకుండా వారికి జైలుశిక్ష, లేదా కొంత జరిమానా వేయవచ్చు. ఉద్దేశ పూర్వకంగా ఎవరైనా వెక్కిరించినా, అనుకరించినా, వారిపై సెక్షన్ 354(డీ) ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితులకు 3 నుంచి 5 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశముంది. పనిచేసే ప్రదేశాల్లో తోటి ఉద్యోగులు గానీ, బాస్ గానీ ఆఫీసు పనుల్లో అలుసుగా తీసుకొని సెక్సువల్ కాంటాక్ట్ కోసం ఇబ్బంది పెడితే 2013 వేధింపుల చట్టం ప్రకారం ఫిర్యాదు చేయ వచ్చు. ఒకరి ఫొటోను మార్ఫింగ్ చేసి వారి శరీరాలకు ముఖాన్ని అతికించి ఇబ్బంది కరంగా ఇంటర్నెట్‌లో షేర్ చేస్తున్న సంఘటనలలో సెక్షన్ 499 ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష పడవచ్చు. ఒక మహిళను దౌర్జన్యంగా, బల ప్రయోగం వల్ల తన శరీరంపై ఉన్న దుస్తులను తీసివేసినా, ఆ వ్యక్తికి సెక్షన్ 354(బీ) ప్రకారం 3నుండి7 ఏళ్ల జైలు శిక్ష పడుతుంది. 13/2013 సవరణల చట్టం ద్వారా ఈ సెక్షన్ అదనంగా చేర్చబడింది. ఒక మహిళ, విద్యార్థినికి సంబం ధించిన రహస్య వ్యక్తిగత ఫొటోలు తీయడం, వీడియోలు తీసి వాటిని ఇతరులకు పంపించినా 354(సీ) సెక్షన్ కింద ఏడాది నుంచి మూడేళ్ల వరకు జైలు శిక్ష పడుతుంది. వ్యభిచారానికి, 18 ఏళ్లలోపు బాలికను కొనుగోలు చేసినా సెక్షన్ 373 ప్రకారం పదేళ్ల జైలుశిక్ష విధించడంతో పాటు జరిమానా విధిస్తారు. బాలికను వ్యభిచారానికి మారేందుకు ప్రోత్సహించినా, ప్రలోభ పెట్టినా సెక్షన్ 366(ఏ) కింద పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించ బడుతుంది. నిండు గర్భిణిని చంపాలనే ఉద్దేశంతో చేపట్టిన ఒక చర్య పర్యవసానంగా ఆమె చనిపోతే నేరస్థుడిపై సెక్షన్ 316 ప్రకారం ప్రాణహరణం కింద, నేరం మోప బడుతుంది. ఆమె మరణించడానికి బదులుగా గర్భంలోని శిశువు మరణిస్తే 10 ఏళ్ల వరకు జైలుశిక్ష పడుతుంది. ఒక బృందంలోని సభ్యులు ఒక మహిళపై లైంగిక దాడి చేసిన సందర్భాల్లోనూ వారిలో ప్రతి వ్యక్తి నేరానికి పాల్పడి నట్లే పరిగణించ బడుతుంది. సెక్షన్ 376–బీ కింద ప్రతి ఒక్కరికీ 20 ఏళ్లు తగ్గకుండా జీవితఖైదు శిక్ష విధిస్తారు. 13/2013 సవరణ చట్టం ద్వారా ఈ సెక్షన్ సవరించబడింది. స్త్రీ, బాలికను గానీ తన ఇష్టానికి వ్యతిరేకంగా ఓ వ్యక్తిని వివాహం చేసుకునేందుకు బలవంతంగా అంగీకరించాలని ఒత్తిడి తేవడం, ఆ స్త్రీని అపహరిస్తే బలవంతంగా వివాహం చేసుకునే సెక్షన్ 366 కింద పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా పడుతుంది. ఇలాంటి చట్టాల ఎన్నో గురించి మహిళలు అవగాహన కలిగి ఉండాలి. అలాగే సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ స్త్రీల పట్ల బాధ్యతగా ప్రవర్తించాలి. సాటి మనుషులుగా మహిళలకు సామాజిక బాధ్యతగా సహకరించాలి.

# లైంగిక వేధింపులపై చట్టపర చర్యలు

పనిచేసే ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడటం వారి ప్రాథమిక హక్కులను హరించడమే. ఆయా సందర్భాలలో మహి ళలు అన్యాయానికి, అసమానత లకు, గురవుతుండడం తరుచూ జరుగుతున్నదే. లింగసమానత్వం విషయంలో ఆశించిన స్థాయిలో సమాజంలో మార్పు రాకుండా ఉండడం చూస్తున్నదే. లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్ పేరుతో జరిగే అనిష్టపూర్వక, ఆమోద యోగ్యం కాని లైంగిక ప్రవర్తనలు భారతదేశంలోనే కాక ప్రపంచ మంతటా అడ్డుకట్ట వేయలేకపోతుండడం పాత విషయమే. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నేరాల్లో అత్యధిక భాగం పురుషులు వల్ల మహిళలు ఎదుర్కుంటున్న సమస్యలే. అయితే ఏ మహిళ గానీ, పురుషుడు గానీ తమ వ్యక్తిగత గౌరవానికి హోదాకూ భంగం కలిగించే అటువంటి ప్రవర్తననూ దానివల్ల వ్యక్తులకూ, సంస్థలకూ, సమాజానికి జరిగే హానికర ప్రభావాలనూ సహించ వలసిన అవసరం లేకుండా ప్రపంచ దేశాలు పకడ్బందీ చర్యలు గైకొంటున్నాయి. అలాంటి ప్రవర్తనా ధోరణిని అణిచివేయ వలసిన అవసరాన్ని గుర్తించి అనేక దేశాలు పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులని నిషేధిస్తూ, వాటికి వ్యతిరేకంగా చట్టబద్ధమైన చర్యల్ని చేపట్టాయి. పని ప్రదేశాల్లో మహిళల పట్ల జరిగే లైంగిక వేధింపుల (నిరోధం, నివార ణ, పరిహారాలు) చట్టం, 2013 ను ఆమోదించడం ద్వారా భారతదేశం కూడ మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులపై చర్యలను బలోపేతం చేసింది. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, సంస్కరణ) చట్టం, 2013 అనేది భారత దేశంలో మహిళలకు కార్యాలయాల్లో లైంగిక వేధింపుల నించి రక్షణ కలిగించటానికి ఏర్పడ్డ చట్టం. ఇది 2012 సెప్టెంబరు 3న లోక్ సభ ఆమోదం పొందింది. తర్వాత రాజ్య సభలో 2013 ఫిబ్రవరి 26న ఆమోదం పొందింది. ఈ బిల్లు చట్టం 2013 డిసెంబరు 9న అమలులోకి వచ్చింది. మహిళల మీద పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా ఈ చట్టం రక్షణ కల్పిస్తుంది. పని ప్రదేశాల్లోని లైంగిక వేధింపులకు వ్యతిరేకమైన ఫిర్యాదులకు పరిహా రం అందేలా చూస్తుంది. మతం, జాతి, కులం, లింగ భేదం, లేదా ఇతరముల ఆధారంగా జీవన హక్కును, వ్యక్తిగత స్వేచ్ఛను అరికట్టడానికి వీలు లేదని రాజ్యాం గం స్పష్టం చేస్తున్నది. భారత రాజ్యాంగంలో ఆర్టికల్స్ 14, 15 ప్రకారం లైంగిక వేధింపు



అనేది స్త్రీ ప్రాథమిక సమాన హక్కులను ఉల్లంఘిస్తుంది. అంతేకాక ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు, హుందాగా జీవించే హక్కు, ఏ వృత్తి, ఉద్యోగం, వాణిజ్యం లేదా వ్యాపారం అయినా చేపట్టే హక్కుల లో నే లైంగిక వేధింపులు లేని వాతా వరణంలో పని చేసే హక్కు కూడా ఉంది. లైంగిక వేధింపులనేవి మహిళలకు సమాన అవకాశాలకూ సమానత్వ ప్రాతిపదికను పొందేందుకు అడ్డంకు అవుతాయదన్న కారణంగా భారత ప్రభుత్వం ప్రత్యేకించి కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవడంలో నిబద్ధతను కన పరిచాయి. అలాగే మార్గదర్శ కాలను లేబర్ కమీషనర్లకు, అంతర్గత ఫిర్యాదుల కమిటీలకు మార్గదర్శక సూత్రాలను రూపొందిం చడం జరిగింది. పని ప్రదేశాల్లో మహిళా ఉద్యోగుల పట్ల జరిగే లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, పరిహారాలు) చట్టం 2013, అమలులో భాగంగా, కేంద్ర, రాష్ట్ర స్థాయి ప్రభుత్వాల్లోనూ, జిల్లా స్థాయిల్లోనూ, ఉద్యోగుల, పనివార ల, మహిళా సంస్థల్లోనూ ఉపయో గించేందుకు ఎప్పటికప్పుడు యీ చట్టం లోని మార్గదర్శక సూత్రాలను వర్తమాన పరిస్థితులకు అనుగుణం గా మెరుగుపర్చు కోవచ్చునని నిర్ణయించడం జరిగింది. ఒకే చోట పనిచేస్తున్న సమయంలో మగ, ఆడవాళ్ల, మధ్య స్నేహ పూర్వక బంధాలు ఏర్పడటం సర్వ సాధారణం. అయితే కొన్ని సందర్భా లలో వారి మధ్య సంభాషణలు, ప్రవర్తనలు శ్రుతి మించే అవకాశమూ ఉంటుంది. ఇద్దరికీ ఇబ్బంది లేనప్పుడు ఎలాంటి సమస్యా లేదు. పరస్పర అంగీకారం కొరవడి, మహిళ అభ్యంతరం చెప్పాక కూడా అవతలి వ్యక్తి అలానే వ్యవహరిస్తే అది లైంగిక వేధింపు కిందకే వస్తుంది. వేధించే వ్యక్తి ఆఫీసులో తమకంటే పై స్థాయిలో ఉన్నవాడైతే, వాళ్లపై ఫిర్యాదులు తమ ఉద్యోగా లకు ఎసరు పెట్టే ప్రమాదం ఉందని వారు భయపడుతు న్నారు. అందుకే వారు ధైర్యంగా ఫిర్యాదు చేయ లేకపోతు న్నారు. ఒక్కో సందర్భం లో ఆ వ్యక్తి ఏదైనా చేస్తాడనే భయం తో కూడా మహిళ లు మౌనంగా ఉండిపోతున్నారు. చట్ట ప్రకారం పది మందికన్నా ఎక్కువ సిబ్బంది ఉన్న ప్రతి సంస్థా 'అంతర్గత ఫిర్యాదుల కమిటీ'ని ఏర్పాటు చేయాలి. దానికి ఒక సీనియర్ మహిళా ఉద్యోగి నాయ కత్వం వహించాలి. అందులో సగానికి పైగా మహిళా సభ్యులుం డాలి. మహిళల కోసం పనిచేసే ఏదో ఒక ఎన్జీవో ప్రతినిధికి కూడా అందులో సభ్యత్వం ఉండాలి. పదిమందికంటే తక్కువ సిబ్బంది ఉన్న సంస్థల్లో ఎవరైనా మహిళా ఉద్యోగి వేధింపులకు గురైతే, జిల్లా స్థాయి ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు చేయాలి.

# వైభవంగా అసిరితల్లి ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలు





**ముగ్గ్రాటలతో పోటెత్తిన మహిళలు**

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం దళ్లవలస గ్రామంలో అసిరితల్లి ఆలయ విగ్రహ ,యంత్ర , శిఖర , స్థిర ప్రతిష్ఠా మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు కావడంతో మహిళలు అధిక సంఖ్యలో ముగ్గ్రాటలతో ఆలయ ప్రాంగణం చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంగణం అంతా పండుగ వాతావరణం నెలకొంది.వేకువజాము నుండి పురోహితుల వేద మంత్రోర్చనల మధ్య వివిధ పూజాది కార్యక్రమాలు,అభిషేకాలు నిర్వహించారు. విఘ్నేశ్వర పూజ , పుణ్య హవచనం , పరిషత్ ప్రాయశ్చిత్తం , పంచగవ్యారాధన , రక్షా సూత్ర ధారణ , ఋత్విక్ వరుణ , అఖండ దీపారాధన , వాస్తు , యోగిని , క్షేత్ర పాలక , నవగ్రహ , సర్వతో భద్ర మండల మండప ఆవాహనాలు,యాగశాల ప్రవేశం , అగ్నిప్రతిష్ట , నీరాజన మంత్రపుష్పం ,ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు రాష్ట్ర బీసీ తూర్పు కాపు కార్పొరేషన్, దళ్లవలస ఎంపీటీసీ కిలాన సూర్యారావు , రామలక్ష్మి దంపతుల పర్యవేక్షణలో గ్రామ సర్పంచ్ కిలాన జ్యోతి తిరుమల రావు ఆధ్వర్యంలో వైభవంగా ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలు మూడు రోజుల పాటు ఘనంగా జరుగుతున్నాయి.



# హైవే పై మాఫియా.. చీకటి వ్యాపారాలకు తెర






కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్

ఐరన్, సిమెంట్, ఆయిల్, తారు ఇలా ఏదైనా వదలని వైనం..

జాతీయ రహదారి వెంబడి దర్జాగా వెలసిన అనధికార ఆయిల్ స్థావరాలు

అక్రమార్జనకు అడ్డగా మారిన 16 నంబరు జాతీయ రహదారి

అక్రమ దందాకు దండిగా 'పెద్దల' అశీస్సులు

సదరు చీకటి వ్యాపారం లో బినామీ లచ్చింబాబుకే లక్ష్మీ కటాక్షం..

ప్రత్తిపాడు: అక్రమార్జనకు 16వ నంబరు జాతీయ రహదారి అడ్డాగా మారింది. అక్రమ దారులు చీకటి వ్యాపారాలకు హైవేను ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకుంటున్నారు. దొడ్డి దారిన కొనుగోలు చేసిన ఇనుము, ఆయిల్, సిమెంట్, తారు ఇలా ఏదైనా సరే జాతీయ రహదారిపై రవాణా జరిగే వాహనాల నుంచి డ్రైవర్లకు ఆశ చూపి అక్రమ కొనుగోలు చేస్తూ జేబులు నింపు కొంటున్నారు. వైజాగ్ నుంచి విజయవాడ, హైదరాబాద్, చెన్నైకు ఇదే ప్రధాన జాతీయ రహదారి కావడంతో, రోజు వేలాది వాహనాలు ఎగుమతులు, దిగుమతులతో రాకపోకలు సాగిస్తు న్నాయి. దీనిని ఆసరాగా తీసుకుని అక్రమ వ్యాపారులు ఆదాయ వనరుగా మలుచుకుంటున్నారు. సదరు చీకటి వ్యాపారం కు బినామీగా వ్యవహరిస్తున్న మెట్ట ప్రాంతంలో లచ్చింబాబు కే .. లక్ష్మీ కటాక్షం మెండుగా ఉంది.

**డ్రైవర్లకు ఆశ చూపి..**

కలకత్తా, ఒడిస్సా విశాఖ నుండి నిత్యం వేలాది వాహనాలు ఈ మార్గంలో ప్రయాణిస్తుంటాయి. అలాగే వైజాగ్ స్టీల్ ప్లాంట్ నుంచి వేలాది టన్నుల ఇనుము, హెచ్పీసీఎల్ , బీపీసీఎల్ ఆయిల్ కంపెనీల నుంచి డీజిల్, పెట్రోల్ ఎగుమతులు అవుతుంటాయి.లారీల నుంచి దొంగిలించిన ఇనుప ఊచలు, సిమెంట్, ఆయిల్, తారు దొడ్డిదారిన నల్ల బజారుకు చేరుతున్నాయి. అక్రమ వ్యాపారులు కొందరు డ్రైవర్లకు డబ్బు ఆశ చూపించి, లోబర్చు కుంటూ ఆయిల్, ఇనుము చోరీకి పాల్పడు తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా స్థావరాలు కూడా ఏర్పాటు చేసి, రాత్రి వేళల్లో అక్రమాలకు పాల్పడుతున్నారు. లోడు లారీల నుంచి తస్కరించిన ఇనుము, సిమెంట్, ఆయిల్, ను మార్కెట్ ధరలో 50 శాతాన్ని డ్రైవర్లకు ముట్టజెప్పుతున్నారు. ఇలా సేకరించిన వాటిని, ఇతర ప్రాంతాలకు తరలించి బహిరంగ మార్కెట్లో రూపాయికి 10 రూపాయలు లాభంతో సొమ్ము చేసుకుంటున్నారు.



**పుట్ట గొడుగుల్లా హైవేలపై పుట్టుకొస్తున్న ఆయిల్ మాఫియా**

ప్రైవేట్ కంపెనీల సొత్తును దర్జాగా దోచేస్తున్నారు. తమ వ్యాపారాలకు సౌకర్యంగా ఉండేలా హైవేల వెంబడి స్థావరాలు కూడా ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా.. కింది నుంచి ఉన్నత స్థాయి అధికారుల వరకూ కిమ్మనకపోవడం సర్వత్రా విస్మయం కలిగిస్తోంది.

**విచ్చలవిడిగా స్థావరాలు ఏర్పాటు..**

మండలంలో ప్రత్తిపాడు, ధర్మవరం, చందుర్తి, వజ్రకూటం కత్తిపూడి, సీతంపేట, తమ్మయ్యపేట, బెండపూడి, తేటగుంట, గవరయ్య కోనేరు సమీపాల్లో వారి స్థావరాలు కొనసాగుతున్నాయి. ఈ స్థావరాల వద్ద చోరికి ఎప్పుడు తమ మనుషులు ఉండే విధంగా అక్రమార్కులు ఏర్పాట్లు చేసుకున్నారు. హైవేపై ఈ అక్రమ వ్యాపారానికి స్థావరం ఏర్పాటు చేయడంతో పాటు పచ్చ పరదలు కట్టి రహదారి పక్కన ప్రత్యేక రహదారిని ఏర్పాటు చేశారు. హైవే పక్కన ఈ మాఫియా ఆయిల్ ఒక్కటే లారీల నుంచి కొంటుందంటే ఆశ్చర్య పోవాల్సిందే. ఆయిల్ మాటున నల్ల బజారుకు సిమెంట్, ఐరన్, తారు కొనుగోలు చేస్తున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం.

**అక్రమ ఆయిల్ వ్యాపారం అందరికీ తెలిసిందే..!**

జాతీయ రహదారిపై స్థావరాలు ఏర్పాటు చేసి ఆయిల్ వ్యాపారం చేస్తున్న సంగతి అధికారులకు తెలిసిన విషయమే అయినా ఆయిల్ మాటున చేస్తున్న చీకటి వ్యాపారాలు చాలా భయంకరంగా ఉన్నాయన్న సంగతి సంబంధిత శాఖ అధికారులకు తెలియక జరుగుతుందా అనేది అనుమానించాల్సిన విషయమే.. ఏదేమైనా సదరు అక్రమ వ్యాపారాలను మూడు టన్నుల ఐరన్, ఆరు పీపాల ఆయిల్ అన్నట్టు సాగిస్తున్నారు. రాత్రి వేళల్లోనే ఎక్కువగా వీరి కార్యకలాపాలు సాగుతుండడంతో.. అటు అధికారులు, ఇటు సామాన్యుల ధృష్టి పడడం లేదు. కొందరు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి ఉన్నతాధికారుల వరకు తెలిసే హైవేపై చీకటి వ్యాపారాలు సాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, అక్రమ, చీకటి వ్యాపారాలను ఆరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు

# మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీని ఏర్పాటు చేయాలి

ఆశా ,అంగన్వాడీ స్కీం వర్కర్లను రెగ్యులర్ చేయాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు సి.హెచ్.అమ్మన్నాయుడు,ఎపి ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు మన్నె మణికుమారి




**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రామిక మహిళా సమన్వయ కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో పొందూరులో అంబేద్కర్ జంక్షన్ నుండి బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సి.హెచ్.అమ్మన్నాయుడు, ఎపి ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు మన్నె.మణికుమారి మాట్లాడుతూ మహిళలు, పసి పిల్లల పై జరుగుతున్న హింసను అరికట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసారు. అందరికీ ఉపాధి కల్పించాలని, గౌరవంగా జీవించే అవకాశాలు కల్పించాలని కోరారు. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు అన్ని స్థాయిల్లోనూ ఏర్పాటు చేయాలని, లైంగిక వేధింపుల నిరోధక చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేసారు. కనీస వేతనాలు ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఆశ,అంగన్వాడీ తదితర స్కీమ్ వర్కర్స్ ను రెగ్యులర్ చేయాలని, పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేసారు. ధరలను అదుపు చేయాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎ.రామలక్ష్మి, సి.హెచ్.రాధమ్మ, లక్ష్మీరత్నం, అనురాధ, అరుణ, సింహాచలం, తమ్మినేని.సావిత్రి, రజిని, సీత తదితరులు పాల్గొన్నారు.

## ఆగర్రు గ్రామంలో మైక్రోపిల్టర్ కోసం రూ. 10లక్షలు నిధులు మంజూరు

గ్రామ కార్యదర్శి ఎస్ గాయత్రి దేవి



**పాలకొల్లు, మార్చి 7, ప్రజాజ్యోతి న్యూస్** పాలకొల్లు మండలం ఆగర్రు గ్రామంలో రక్షిత మంచినీటి సరఫరా కోసం కృషి చేస్తున్నట్లు ఆగర్రు గ్రామ ఇంచార్జ్ కార్యదర్శి ఎస్ గాయత్రి తెలిపారు. గ్రామంలోని మంచినీటి చెరువు తూడు తొలగింపు పనులను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామంలో రక్షిత మంచినీరు సరఫరా కోసం మైక్రో ఫిల్టర్ ఏర్పాటు నిమిత్తం పది లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్ పథకంలో పది లక్షల రూపాయలు నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణాలను పూర్తి చేసినట్లు తెలిపారు. సంపూర్ణ పారిశుధ్యం కోసం కూడా చర్యలు తీసుకుంటున్నట్లు గ్రామ కార్యదర్శి గాయత్రీ దేవి వివరించారు.

## పాతపట్నంలో ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ను లాంచ్ చేసిన సుడా ఛైర్మన్ కొరికాన రవి కుమార్..




**పాతపట్నం మార్చి 07 ప్రజా జ్యోతి న్యూస్.** ఈనెల 14న పిఠాపురం లో ఘనంగా జరగనున్న 12వ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కు సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్ నీ శుక్రవారం నాడు పాతపట్నం నియోజకవర్గం లో ఆవిష్కరించారు, కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ సమన్వయకర్త కొరికాన రవి కుమార్ మాట్లాడుతూ ఆవిర్భావ దినోత్సవానికి భారీ సంఖ్యలో కార్యకర్తలు వీర మహిళలు జన సైనికులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## గిరిజన కష్టాలు తెలిసిన నాయకుడు ఎమ్మెల్యే ఎంజిఆర్..

ఐటీడీఏ కోసం గల మెత్తిన ఎమ్మెల్యే..



**పాతపట్నం మార్చి 07, ప్రజా జ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల్లో మెలియాపుట్టి మండలం కు ఐటిడిఏ కోసం అసెంబ్లీలో గల మెత్తిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ని విజయవాడ నోవాటెల్ లో దుస్సాల్వాతో సత్కరించి అభినందనలు తెలియజేసిన మెలియాపుట్టి మండల నాయకులు గిరిజన నాయకులు బైరసింగి లక్ష్మీనారాయణ, సర్పంచ్ ప్రతినిధి రవ్వల గణపతిరావు, నందిగాం మండలం టిడిపి మండల అధ్యక్షులు పినకాల అజయ్ కుమార్ తదితరులు.

## ప్రభుత్వ భూములను పరిరక్షించండి... ఎమ్మెల్యే ఎంజీఆర్...

పాతపట్నంలో ప్రభుత్వ స్థలాలు,చెరువుల ఆక్రమణలను తొలగించండిలి...

దేవుడు మాన్యాల భూములపై సమగ్ర విచారణ జరపాలి...

రాష్ట్ర రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ను కలసి వినతిపత్రం ఇచ్చిన ఎమ్మెల్యే...





**పాతపట్నం మార్చి 07, ప్రజా జ్యోతి న్యూస్.** పాతపట్నం నియోజకవర్గంలో విలువైన ప్రభుత్వ భూములు, చెరువులు, అటవీ, దేవాదాయ భూములు ఆక్రమణలకు గురైయ్యాయని వీటి పై సమగ్ర సర్వే నిర్వహించి ఆక్రమణలు తొలగించి ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని సీనియర్ ఐఏఎస్, రాష్ట్ర రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్.పి సిసోడియాని ఈరోజు సచివాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు. ముఖ్యంగా పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో గ్రామ కంఠాలు మరియు ప్రహరాజపాలెం రెవెన్యూ విలేజ్ పరిధిలో విలువైన ప్రభుత్వ "డి" పట్టా భూములు,చెరువుల ఆక్రమణలను తక్షణమే తొలగించాలని కోరారు అలాగే దేవాలయాల భూములపై సమగ్ర విచారణ జరపాలని విన్నవించగా శానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలి

– స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లావణ్య

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే వినతుల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లావణ్య అన్నారు.పొందూరు మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తహసిల్దార్ వెంకటేశ్ రామాంజుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నేడు జరిగిన రివ్యూ లో సోమవారం నాడు వచ్చే దరఖాస్తులు , గత నెలరోజుల కాలంలో జరిగిన గ్రామసభలో ఇచ్చిన హామీలు గురించి, ఈ మధ్య కాలంలో జరిగిన రెవెన్యూ సదస్సులో తెలియపరచిన అంశాలను వాటి పనితీరు విషయమై ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఐ శ్రీనివాస్ , తహసిల్దార్ కార్యాలయం సిబ్బందితో పాటు వీఆర్వోలు ఫీల్డ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు



# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

# ఆమె సృష్టికర్త..సమాజ నిర్మాత



డాక్టర్ మెట్ట సుజాత,గైనకాలజిస్ట్,
సూపరింటెండెంట్,ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి
పొందూరు



మడ్డి లావణ్య
పొందూరు సచివాలయం 1 మహిళా పోలీస్,
శ్రీకాకుళం ఆడపిల్ల సేవా సొసైటీ ఫౌండర్



అమూల్య కనూరి
లక్ష్మీ రాజ్యం మిల్ ప్రొపరైటర్
పొందూరు



అనురాధ, ఐ.సి.డి.ఎస్ పి. ఓ
పొందూరు

**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :**

నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా స్త్రీ శక్తిని, ఆమె త్యాగాలను, కృషిని, సాధనలను గౌరవించే ప్రత్యేకమైన రోజు. మహిళ అంటే ఒక వ్యక్తి మాత్రమే కాదుబీ ఆమె సమాజ మార్గదర్శి, కుటుంబ మూలస్తంభం, ప్రేమకు ప్రతిరూపం, ధైర్యానికి నిర్వచనం.

**స్త్రీ..సమాజానికి వెలుగు కిరణం**

మహిళ తల్లి, భార్య, చెల్లి, కూతురు అనే వివిధ పాత్రల్లో జీవిస్తూ, తనదైన ముద్ర వేస్తుంది. కుటుంబానికి సూర్యుని వెలుగు, సమాజానికి మార్గదర్శి, భవిష్యత్‌కు ఆశాజ్యోతిగా నిలుస్తుంది.కానీ, ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా మహిళల పట్ల వివక్ష, అసమానత్వం కనిపిస్తూనే ఉంది. "ఆకాశంలో సగం వాళ్లే అయినా, ఇంకా తక్కువైన ఆకాశంలోనే జీవించాల్సి వస్తోంది" అనే మహెజబీన్ వాక్యాలు నేటి పరిస్థితిని స్పష్టంగా తెలియజేస్తాయి.

**మారుతున్న సమాజం..**

**ముందుకు సాగుతున్న మహిళ**

అయితే, మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. కొత్త తరం మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయాలు, శాస్త్ర, సాంకేతిక రంగాలలో తమ హక్కుల కోసం పోరాడుతూ, అన్ని రంగాల్లో విజయాలను సొంతం చేసుకుంటున్నారు."నా కూతురు అంటోంది, ఆకాశమంతా తనదేనని, రేపటి ఉదయం తన కోసమేనని!".. ఇవి నేటి మహిళా శక్తికి నిదర్శనం.

**మహిళా శక్తికి మద్దతుగా**

మహిళా దినోత్సవం ఒక వేడుక మాత్రమే కాదు, సమాజానికి మేలుకొలుపు. మహిళల గౌరవం, హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. మహెజబీన్ తన కవితలో పేర్కొన్నట్లుగా "ఆ సూర్యోదయ దృశ్యాన్ని కళ్లలో నింపుకొని, రేపటి స్త్రీలకు మరింత ధైర్యాన్ని ఇవ్వాలి".ఈ మహిళా దినోత్సవం సమానత్వం, న్యాయం, గౌరవం అనే విలువలను ప్రతికుటుంబం నుంచి సమాజానికి వ్యాప్తి చేయాలని సంకల్పించుకుందాం.

**"ఆమె కదిలితే ప్రపంచం మారుతుంది!"**

ఇవే కాదు, నిజానికి ప్రతి రోజు మహిళా దినోత్సవమే. ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడానికి, తన కలలు సాకారం చేసుకోవడానికి, సమాజాన్ని తీర్చిదిద్దడానికి అర్హురాలే.

# కాకినాడలో మహిళా టూ కే రన్‌ను

# ప్రారంభించిన కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాదవ్..

**కాకినాడ, మార్చి 7(ప్రజా జ్యోతి ప్రతినిధి)** జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాకినాడ పట్టణం లో టూకే రన్ ను జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ శుక్రవారం ప్రారంభించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు ఈనెల ఒకటవ ఓటు తేదీ నుంచి కాకినాడ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమాలను మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనిలో భాగంగా కాకినాడ పట్టణంలో నాగమల్లి తోట నుండి భానుగుడి సెంటర్ వరకు 2 కిలో మీటర్లు పరుగు ను ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి శ్రీమతి విజయకుమారి అదనపు ఎస్పి ఏ ఆర్ శ్రీనివాసరావు, కాకినాడ ఎస్ డి పి ఓ ఏ ఎస్ పి మనీష్ దేవరాజ్ పాటిల్, డీఎస్పీ ఏ ఆర్ హరి, ట్రైనీ డి.ఎస్.పి కుమారి జీవన,సర్పవరం సీఐ పెద్దిరాజు, మహిళా పోలీస్ స్టేషన్ సిఐ రామచంద్ర రావు, ట్రాఫిక్ సీఐ రామారావు, ఏ ఆర్ ఆర్ ఐ నరసింహ మూర్తి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు కాకినాడ, ఐసిడిఎస్ సిబ్బంది, శ్యాం ఇన్స్టిట్యూట్ విద్యార్థినులు, పట్టణ మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా భగవాన్ సత్యసాయి శత జయంతి ఉత్సవాలు

– విద్యార్థులకు ప్లాంక్ లు , పెన్నులు పంపిణీ



**పొందూరు జ్యోతి న్యూస్ :** శ్రీ భగవాన్ సత్యసాయి బాబా వారి శత జయంతి ఉత్సవాలు యూత్ పర్తి యాత్ర సందర్భంగా పొందూరు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ దున్న రాధాకృష్ణ వివిధ కార్యక్రమాలను నిర్వహించారు . ఈ సందర్భంగా దత్తత గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల తో పాటు,పొందూరు మానసవేణి హైస్కూల్ లో 10 వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడేలా ప్లాంక్లు ,పెన్నులు , స్కేలు ,రబ్బరు ,కిట్స్ 100 మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంత వురిటి హెచ్.ఎం ,ఉపాధ్యాయులు రాంజీ ,ప్రసన్న ,జిల్లా ఐటి కో ఆర్డినేటర్ సాయి ప్రశాంత్ , బాల వికాస్ టీచర్ ప్రవల్లిక ,సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ వారు నిర్వహించిన 7వ జన ఔషద కార్యక్రమంలో పాల్గొన్న సిరిపురం.





**పాతపట్నం మార్చి 07, ప్రజా జ్యోతి న్యూస్.** రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 7వ జన ఔషద్ కార్యక్రమంశుక్రవారం నాడు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు పాల్గున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రజల ఆరోగ్య భద్రత కోసం ప్రవేశపెట్టిన ఈ పథకం ప్రాధాన్యత ను వివరించడం జరిగింది.రెడ్ క్రాస్ సొసైటీ వారుబిజెపి జిల్లా అధ్యక్షులు ని సత్కరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా పూర్వ అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరావు, నేషనల్ కౌన్సిల్ మెంబెర్ చల్లా వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రావిబాబ్జి, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గున్నారు.

## ధర్మవరం గ్రామంలో మురళీ రాజు పర్యటన



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్. వీరబాబు** పత్తిపాడు మండలం ధర్మవరం గ్రామం లో గళ్ళ మధు గారి నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న లిఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %ఢ% ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు గారు ఈ కార్యక్రమానికి ముదునూరి సీతారామరాజు గారు, కోలా తాతబాబు గారు,జువ్వల దొరబాబు గారు,నల్ల వెంకటేష్ గారు తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సాయం అందజేత..



**కాకినాడ, మార్చి 7 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఉద్యోగవిరమణ పొందిన హెూంగార్డ్ రామకృష్ణకు, అలాగే ఇటీవల మరణించిన హెూంగార్డ్ అబ్బులు భార్యకు రావలసిన సాయాన్ని కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ శుక్రవారం వారికి అందజేశారు. హెూంగార్డుగా ఉద్యోగ విరమణ చేసిన పి. రామకృష్ణారావుకి, జనరల్ హెూమ్ గార్డ్స్ జీతం నుండి ఒకరోజు కాంట్రిబ్యూషన్ సొమ్ము 4,50,140 రూపాయల చెక్కు ను, అదేవిధంగా ఇటివల మరణించిన హెూమ్ గార్డ్ కే. అబ్బులుకి జిల్లా పోలీస్ ఫ్లాగ్ ఫండ్ నుండి 10,000 రూపాయల చెక్ ను ఆయన భార్య కు ఎస్పీ అందజేశారు.

# ప్రకృతి వ్యవసాయ సాగు విస్తీర్ణం పెంచాలి






**హార్టికల్చర్ గణనీయమైన సాగు విస్తీర్ణం సాధ్యం..**
**కలక్టర్ ప్రశాంతి..**

**రాజమహేంద్రవరం, మార్చి 7 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ప్రకృతి వ్యవసాయ సాగు విస్తీర్ణం ప్రతి ఏడాది పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని అప్పుడే పర్యావరణ పరిరక్షణ లక్ష్యం సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కలక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, హార్టికల్చర్ క్షేత్ర స్థాయి అధికారులతో 2024-25 లక్ష్య సాధన , 2025-26 లక్ష్యాలు పై యూనిట్ ఇన్చార్జి ల పనితీరు పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రకృతి వ్యవసాయ సాగు విస్తీర్ణం 30,641 మంది రైతులు సుమారు 46 వేల ఎకరాల లక్ష్యం నిర్దేశించగా 37,844 మంది రైతుల ద్వారా 44,200 ఎకరాల సాగువిస్తీర్ణం చేసినట్టు చెప్పారు. గత ఆర్థిక సంవత్సరం నుంచి ఈ ఆర్థిక సంవత్సరం వరకూ ఎంత విస్తీర్ణం పెంచ గలిగారో అన్న విషయం ద్వారా మాత్రమే ప్రకృతి వ్యవసాయ దిశగా అడుగులు వేశారో తెలుసుకునే అవకాశం ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయ కు మళ్ళడం వల్ల రైతులకి కలిగే ప్రయోజనాలు, వ్యవసాయ, హార్టికల్చర్ శాఖలు ద్వారా అందచేస్తున్న చేయూత పై రైతులకి అవగాహన కల్పించడం లో తీసుకుంటున్న చర్యలను కలక్టర్ సమీక్షించారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే యూనిట్ ఇన్చార్జి లు, ఐసిఆర్పి లు, ఆర్ ఎస్ కె సహాయకులు , ఇతర సిబ్బంది పనితీరును ఏ విధంగా విశ్లేషణ చేస్తున్నారు అని ప్రశ్నించారు. ఆర్భికే స్థాయిలో అనుకున్న స్థాయిలో ప్రకృతి వ్యవసాయ దిశగా అడుగులు వేయడం లేదన్నది వాస్తవం అన్నారు, రాబోయే సమావేశం నాటికి ఖరీఫ్ , రబీ 2025-26 ఈ క్రాప్ డేటా వివరాలు ఎంత మేరకు కన్వర్షన్ చెయడం పై నివేదికలో పేర్కొనాలని ఆదేశించారు. నవధాన్యాలు సాగు విస్తీర్ణం పెంచడం పై దృష్టి పెట్టడం ద్వారా ప్రకృతి వ్యవసాయ సాగు పెంచడం సాధ్యం అవుతుందని కలక్టర్ తెలిపారు. క్షేత్ర స్థాయిలో ప్రకృతి వ్యవసాయ సాగు పై శిక్షణ కార్యక్రమం చేపట్టాలని, కాషాయలు, పి ఎమ్ డి ఎస్ సమయంలో తప్పని సరిగా చేపట్టాలని తెలిపారు. జీవామృతం, కాషాయలు, వ్యవసాయ క్షేత్రం7లో పశువులు ఉండేలా చూసుకోవాలి అని పేర్కొన్నారు. బల్క్ డేటా వివరాలు ప్రకారం కాకుండా ఆర్ ఎస్ కె వారీగా సమీక్ష చెయ్యడం జరుగుతుందని తెలిపారు. హార్టికల్చర్ క్షేత్ర స్థాయి అధికారులకి నేచురల్ ఫార్మింగ్ లక్ష్యం ఇవ్వక పోవడం ఏమిటని ప్రశ్నించారు. రానున్న 2025-26 కి హార్టికల్చర్ సాగు విస్తీర్ణం పెంచడం పై దృష్టి పెట్టాల్సి ఉంటుందన్నారు. అదనపు విస్తీర్ణం పెంచడం వలన ప్రకృతి వ్యవసాయ సాగు పెంచడం సాధ్యం అవుతుందన్నారు. హార్టికల్చర్ - జిల్లా సూక్ష్మ నీటిపారుదల ప్రాజెక్టు ఏకతాటి పై కలిసి పనిచేయాలన్నారు. వీటిని విడివిడి గా చూపవద్దని స్పష్టం చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయ సాగు 30,641 మంది రైతులకి 45,961 ఎకరాలకు గానూ, 37,844 మంది రైతులు 44,219 ఎకరాలు సాధించడం జరిగిందన్నారు. ప్రీ-మాన్సూన్ డ్రై సోవింగ్ కింద 47,600 ఎకరాలు లక్ష్యం నిర్దేశించుకున్నట్లు తెలిపారు. హార్టికల్చర్ లో 10 వేల ఎకరాలు సాగు విస్తీర్ణం లక్ష్యం నిర్ధేశించుకున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, జిల్లా హార్టికల్చర్ అధికారి బి సుజాత కుమారి , డిపిఎమ్ బి. తాతా రావు , అదనపు డిపిఎమ్ ఎండీ వలి , వ్యవసాయ సహయ సంచాలకులు , ఇతర అనుబంధ క్షేత్ర స్థాయి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవానికి భద్రతా ఏర్పాట్లు..

**జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా..**
**10వ తేదీన హోం మంత్రి రాక సందర్భంగా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ..**



**అనకాపల్లి, మార్చి 7 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఉపమాక లో శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవ మహోత్సవం సందర్భంగా భద్రతా ఏర్పాట్లను, అలాగే నక్కపల్లి డిగ్రీ కాలేజ్ మైదానంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణను క్షేత్ర స్థాయిలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శుక్రవారం పరిశీలించారు. భద్రతను కట్టుదిట్టం చేసేందుకు 300 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉపమాకలో శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవ మహోత్సవం మార్చి 9 నుండి 17 వరకు జరుగనున్న సందర్భంగా భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, కళ్యాణోత్సవానికి తొమ్మిది రోజుల పాటు సుమారు లక్ష మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో 300 మంది పోలీసులతో బందోబస్తును ఏర్పాటు చేయడంతో పాటు భద్రతను సెక్టార్లుగా విభజించి పర్యవేక్షించనున్నట్లు వివరించారు. భక్తుల సౌకర్యార్థం, భద్రత కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. కళ్యాణ వేదిక, రథోత్సవ మార్గాలు, బంధురు సరస్సు పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. భక్తుల క్యూ లైన్లను సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. మఫ్టీలో పోలీసుల మోహరిస్తారని, గొలుసు దొంగతనాలు, జేబు దొంగతనాలు, ఈవ్ టీజింగ్ నియంత్రణ కు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. రహదారిపై వ్యాపారాలను నిరోధించడం, ఆలయ మార్గంలో వాహనాల నిలిపివేత నివారణ కు చర్యలు తీసుకున్నామన్నారు.
వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలు ఏర్పాటు చేసామన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు, నిరంతర మానిటరింగ్ కోసం తాత్కాలిక కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. భక్తుల రద్దీ క్రమబద్ధీకరణకు డ్రోన్స్ వినియోగిస్తున్నట్లు చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, క్యూ లైన్ల భద్రత కోసం బ్యారికేడ్ల ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.

**అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు..**

మార్చి 10న నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మైదానంలో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి హోం మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా విచ్చేయనుండగా, కాలేజ్ మైదానాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించి, అధికారులకు తగిన సూచనలు చేశారు. కార్యక్రమాల్లో ఎస్.బి డిఎస్పీ బి.అప్పారావు, నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీ పి.శ్రీనివాసరావు, నక్కపల్లి ఇన్‌స్పెక్టర్ కె.కుమార్ స్వామి, నక్కపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్.రామకృష్ణ, ఐటీ కోర్ ఎస్ఐ సురేష్ బాబు, ఆలయ ఈవో, కమిటీ సభ్యులు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా..
# ఏలూరులో మహిళా సాంస్కృతిక సమ్మేళనం..

**ఏవిఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి వెల్లడి..**

**ఏలూరు, మార్చి 7 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవం సందర్భంగా 8వ తేదీన మహిళా సాంస్కృతిక సమ్మేళనం జయప్రదం చేయాలని ఏ వి ఆర్ విజ్ఞాన కేంద్రం, హేలాపురి బాలోత్సవం కమిటీ లు కోరాయి. ఏలూరు పవరు పేట లోని అన్నే భవనంలో మార్చి 8 వ తేదీ కార్యక్రమం కు సంబంధించిన బ్రోచర్ ను, ఫ్లెక్సీ లను కమిటీ ప్రతినిధులు ఆవిష్కరించారు. కార్యక్రమం లో హేలాపురి బాలోత్సవం కమిటీ నాయకులు ఆలపాటి నాగేశ్వరరావు, ఎ. వి. ఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు, రిటైర్డ్ హెడ్ మాస్టర్ పి. కస్తూరి బాయి, టీచర్ ఎం. సుకన్య, మానవత ఏలూరు మండలం కార్యదర్శి వి. సాయి సుధ, రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ వై. నిర్మల, రిటైర్డ్ సంఘం నాయకులు జి వి రావు, ఎ వి ఆర్ విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యులు కె. శ్రీనివాసరావు, కె. శ్రావణి కుమారి, కె. జనని, ట్యూషన్ సెంటర్స్ టీచర్స్ సీహెచ్. యాని, గంగాభవాని, మానస, సంధ్య, మంజూష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏవిఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు మాట్లాడుతూ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం హేలాపురి బాలోత్సవం, ఏవిఆర్ విజ్ఞాన కేంద్రం నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని మహిళలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఆలపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ 8వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు రామకృష్ణపురం లోని సాహిత్య మండలి భవనం లో మహిళలకు ప్రతిభా



పోటీలు, చైతన్య సదస్సు, శ్రామిక మహిళలకు సత్కారాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సదస్సుకు పి.కస్తూరిబాయి అధ్యక్షత వహిస్తారని, ఏ ఎస్తేరు కళ్యాణి (రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్) డిఎన్ఎస్ చంద్రావతి (లెక్చరర్) హేలాపురి బాలోత్సవం చైర్మన్ అడుసుమిల్ల నిర్మల, దేవరకొండ సుశీల వక్తలుగా పాల్గొంటారని అన్నారు. వివిధ రంగాలకు చెందిన అల్లూరి మోహిని, జి. నీలిమ, వి సాయి సుధ, కె శ్రావణి కుమారి, ఎం సుకన్య, ఎం లక్ష్మి, కె జనని లు నిర్వాహక కమిటీ గా పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. పి కస్తూరి బాయి మాట్లాడుతూ ఆధునిక మహిళల చరిత్రను తిరగరాస్తోంది అన్న గురజాడ స్ఫూర్తితో మహిళలకు ప్రతిభాపాటవ పోటీలు అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవం సందర్భంగా బెస్ట్ ఫ్రం వేస్ట్, పేపర్ క్రాఫ్ట్, అంతర్జాలంలో అన్వేషణ, సామెతలు, మహిళా అభ్యుదయ పాటలు పోటీలు నిర్వహిస్తున్నాం అన్నారు. ప్రతీ అంశంలో బెస్ట్ 3 చొప్పున బహుమతులుగా మెడల్, మెమెంటో, రాజ్యాంగం బుక్, మహిళా దినోత్సవ స్పెషల్ బుక్, ప్రశంసా పత్రం అందజేస్తామన్నారు. పోటీలు లో పాల్గొన్న ప్రతీ మహిళకు ప్రశంసాపత్రం అందజేస్తాం అన్నారు. వి సాయి సుధ మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో సమాజానికి సేవ చేస్తున్న శ్రామిక మహిళ లను ఎంపిక చేసి అభినందన సత్కారం చేస్తామని అన్నారు.

## పోలీసులు చాకచక్యంగా వ్యవహరించడంతో తప్పిన పెను ప్రమాదం .

పోలీసులను అభినందించిన గ్రామస్తులు..



**జీలుగుమిల్లి, మార్చి 7 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** అగ్ని ప్రమాదం సంభవించంగా జీలుగుమిల్లి పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి పెద్ద ప్రమాదం జరక్కుండా చర్యలు తీసుకున్నారు. జీలుగుమిల్లి మండలం, పాకలగూడెం లో సంభవించిన అగ్ని ప్రమాద సంఘటనలో జీలుగుమిల్లి పోలీస్ సిబ్బంది వెంటనే స్పందించడం వలన పెను ప్రమాదం తప్పింది. మండలంలోని పాకలగూడెం గ్రామంలో సంభవించిన అగ్నిప్రమాదం దగ్గరలో ఉన్న పామాయిల్ తోటలో వ్యాపించిన విషయం తెలుసుకున్న పోలవరం డీఎస్పీ ఎం. వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు, జీలుగుమిల్లి ఇన్స్పెక్టర్ బి. వెంకటేశ్వరరావు నేతృత్వంలో ఎస్సై నవీన్ కుమార్ సిబ్బందితో కలిసి తక్షణమే సంఘటన స్థలానికి చేరుకొని సిబ్బందితో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అగ్ని ప్రమాదం విస్తృతంగా వ్యాపించే ప్రమాదం ఉన్నప్పటికీ, పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిచి, స్థానికుల సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. పోలీసులు సకాలంలో చర్యలు తీసుకోవడంతో భారీ నష్టం తప్పింది. ప్రమాద కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, అగ్ని ప్రమాదాల నివారణకు సహకరించాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేస్తోంది. అత్యవసర సమయంలో డయల్ 112 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ నెంబర్ కు సమాచారం అందించాలని జీలుగుమిల్లి ఎస్ఐ నవీన్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## ఏలూరులో పోలీస్ సిబ్బంది సంక్షేమ దివాస్ .

**సిబ్బంది నుంచి వినతులు స్వీకరించిన ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్..**
**సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఎస్పీ ఆదేశాలు..**



**ఏలూరు, మార్చి 7 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పోలీసు సిబ్బంది శాఖాపరమైన సమస్యలపై పోలీస్ సిబ్బంది సంక్షేమ దివాస్ ను ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్, ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. జిల్లాలో ఉన్న వివిధ పోలీస్ స్టేషన్ లు మరియు విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, ఏ.అర్ సిబ్బంది హోమ్ గార్డ్స్ వారి సమస్యలు ఎస్పీ కి తెలుపుకున్నారు. సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను ఎస్పీ సమగ్రంగా అడిగి తెలిసికొని వాటిపై సత్వరమే తగిన పరిష్కార చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా ఇచ్చారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులకు ఎస్పీఆదేశించారు.

## మహిళలకు ఆర్థిక సమానత్వం కోసం కృషి చేయాలి. సిఐటియు




**పోడూరు /పెనుగొండ, మార్చి 7,ప్రజాజ్యోతి న్యూస్.** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శుక్రవారం పెనుగొండ పంచాయతీ పార్కు వద్ద జరిగిన ఒక కార్యక్రమంలో శ్రామిక మహిళలు సంఘీభావ కార్యక్రమం లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక సమానత్వం, స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు లేని అభాగ్యులు కోసం మన వంతు కృషి చేయాలని అన్నారు. ఈరోజు అన్ని రంగాల్లో మహిళలు శాసించే స్థాయికి చేరుకుంటున్నారని దీని వెనుక ఎందరో త్యాగం వల్ల మరెందరో బలిదానాల వల్ల ఇది సాధ్యమైందని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీల పెనుమంట్ర ప్రాజెక్టు లీడర్ కే తులసి మాట్లాడుతూ ఇది ఒకరికొకరు పుష్ప గుచ్చాలు ఇచ్చి పుచ్చుకునే శుభాకాంక్షలు తెలుపుకునేందుకు సందర్భం కాదన్నారు. మహిళల శ్రమ దోపిడీపై గళం విప్పాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అడగాలని కోరారు. మన పిల్లల భవిష్యత్తు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు ఎండగట్టాలని అన్నారు. 75 ఏళ్ల స్వతంత్ర దేశంలో అక్షరాస్యత 75% కూడా చేరుకోలేదని ఎద్దేవా చేశారు. గృహింస ఎంత మాత్రం తగ్గలేదని, ప్రైవేటు సెక్టార్లులో పురుషులతో సరి సమానంగా మహిళలకు వేతనాలు అందడం లేదని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గుడిమెట్ల వరహాల రెడ్డి, శ్రామిక మహిళలు పిడి పరమేశ్వరి, నీలవేణి, శ్రీదేవి, ఉషశ్రీ, రాధా పలు సంఘాల మహిళా నేతలు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం.

జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్




**పుట్టపర్తి, మార్చి 7:** జిల్లా ప్రభుత్వ యంత్రాంగంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న మహిళ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికికై తన వంతుగా కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ తెలిపారు. శుక్రవారం ఏపీ జేఏసీ అమరావతి ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ ను కలిసి మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని దీనికై ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో " షీ " బాక్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ కలెక్టరేట్ లోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ( ఎ.ఓ.) విభాగం వద్ద ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రపంచ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేస్తున్న "షి "బాక్స్ ద్వారా సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపా రు. ఈ సందర్భంగా షి బాక్స్ ఏర్పాటుకు సహకరించిన కలెక్టర్ కు జిల్లా జేఏసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు

అనంతరం జేఏసీ నాయకులు మైనుద్దీన్ తదితరులు మాట్లాడుతూ ఏపీ జెఏసి అమరావతి రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, మహిళా విభాగం రాష్ట్ర చైర్పర్సన్ లక్ష్మీ, ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి గారి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో మహిళ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే క్రమంలో ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో "షి" బాక్స్ ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలిపారు. దీని ముఖ్య ఉద్దేశం మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఫిర్యాదులను "షి" బాక్స్ ద్వారా విన్నవించుకొనుటకు అవకాశం ఉంటుందన్నారు. తద్వారా ఆయా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉద్యోగినీల సమస్యలను పరిశీలించి ఆయా శాఖలు సత్వర సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకొని మహిళా ఉద్యోగులకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా సదరు ఫిర్యాదుదారురాలి యొక్క వివరాలు గోప్యంగా ఉండేందుకు వీలుంటుందని అందువల్ల అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేయుచున్న మహిళా ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. శ్రీమతి ఎం.విజయ భారతి , అమరావతి మహిళా చైర్పర్సన్ , ఎస్.హెచ్.ఎం.మైనుద్దీన్ , జి.వై.పపి రావు జనరల్ సెక్రటరీ , మధు నాయక్ , జిల్లా అధ్యక్షులు , శ్రీమతి గీతాంజలి , సెక్రటరీ శ్రీమతి సుభాషిణి , డివిషనల్ సెక్రటరీ , శ్రీమతి రమాదేవి , జనరల్ సెక్రటరీ , శ్రీమతి ప్రభావతి , కో చైర్పర్సన్ , శ్రీమతి రమాదేవి ,కమ్యూనిటీ ఆర్గ నైజర్ మెప్మా , రుక్మిణి ,కండక్టర్ అమీనా బాను , పుట్టపర్తి తదితరులు హాజరైనారు

## పోరాటాల ద్వారానే
# మహిళలు తమ హక్కులను సాధించుకోవాలి

మహిళా దినోత్సవ సభలో ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పిలుపు




**తూర్పుగోదావరి జిల్లా మార్చి 07:** మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని ప్రగతి శీల మహిళా సంఘం (POW)( స్త్రీ విముక్తి) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రంగంపేట మండలం, సింగంపల్లి గ్రామంలో మహిళలు పుర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రగతిశీల మహిళా సంఘం స్త్రీ విముక్తి జిల్లా నాయకులు నర్లా లక్ష్మీదేవి అధ్యక్షతన సి.పి.రెడ్డి నగర్ లో సభ నిర్వహించారు. ఈ సభకు ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్ల మార్క్స్ సిద్ధాంత వెలుగులో కార్మిక పోరాటాల నేపథ్యంలో నాడు అనేకమంది మహిళలు పోరాట ఫలితంగా హక్కులు వచ్చి, శ్రామిక మహిళా దినోత్సవం ఏర్పడిందని అన్నారు. అనేకమంది త్యాగా లు ,పోరాటాల ఫలితంగా మహిళలు సాధించుకున్న హక్కులను దేశంలో నేడు పాలకవర్గాలు కాలరాస్తున్నాయని విమర్శించారు. మనువాద బీజేపీ ఫాసిస్ట్,ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేయడం వలన మహిళలపై రోజురోజుకు హత్యలు, అత్యాచారాలు అకృత్యాలు విపరీతంగా పెరిగిపోయాయని వాపోయారు. రాష్ట్రంలోని ఫ్యాక్టరీలలో, షాపింగ్ మాల్స్ లలో, ఇటుకల తయారీ బట్టీలలో, భవన నిర్మాణం తదితర అనేక రంగాల్లో పనిచేస్తున్న మహిళలకు రక్షణ లేదని, కనీసం పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించకుండా వారి హక్కులను అమలు చేయకుండా వారి శ్రమను యాజమాన్యాలు దోచుకుంటుంటే కనీసం సంబంధిత అధికార యంత్రాంగం పట్టించుకోకుండా గాలికి వదిలేసి, నేడు ప్రభుత్వం సంపన్న మహిళలతో ఆర్భాటంగా మహిళా దినోత్సవ కార్యక్రమాలు జరుపుతున్నారని విమర్శించారు.ఆడపిల్లలను తమ తల్లిదండ్రులు ఉన్నత విద్యను, ఆత్మవిశ్వాసాన్ని, అందించాలన్నారు. మహిళల నిర్ణయాధికార స్వేచ్ఛకై , పితృస్వామ్యాన్ని స్థీకరిస్తున్న మనువాద, కార్పొరేట్ , ప్యాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు.పోరాటం ద్వారానే శ్రామిక మహిళలు తమ హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సి.పి.రెడ్డి నగర్ కాలనీ వాసులకు పట్టాల మంజూరు చేసి, మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్ టు యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచే అంజిబాబు, పిడిఎస్యు (విజృంభణ) రాష్ట్ర నాయకులు కడితే సతీష్, ప్రగతి శీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) నాయకులు షేక్ ముంరాంబి, తలుపులమ్మ, మౌనిక, చెక్క పద్మ, వేణు ఏపీఆర్సిఎస్ జిల్లా నాయకులు మడికి సత్యం,ఏల్లే సత్తిబాబు,దేశెట్టి సురేష్, చెక్క సత్తిబాబు వికలాంగుల హక్కుల సంఘం నాయకులు భోజంకి శ్రీనివాస్, జానకి రామయ్య, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం వ్యాప్తంగా
# ప్రభుత్వ భూములు కబ్జా అరికట్టాలి



**ధర్మవరం మార్చి 7:** సాకే వినయ్ కుమార్ బిఎస్పి ఇంచార్జ్ ప్రభుత్వ భూములను అక్రమాలను కాపాడాలని ఆర్డీవో గారికి వినతి ధర్మవరం రూరల్ ప్రాంతాల్లో ఇటుక బట్టి ఫ్యాక్టరీలు ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారని ప్రభుత్వ భూములు ఏర్పాటు పాడు చేసుకుని నిర్వహిస్తున్నారు. అందులో పని చేసే వాళ్ళు కూడా ఇతర రాష్ట్రానికి వ్యక్తులు మట్టిని కూడా అక్రమంగా తరలిస్తున్నారు విడిపించరాద అలాగే సంజీవపురం గ్రామం బత్తలపల్లి మండలంలో సంజీపురం గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రాలు ఆనుకొని 50 సెంట్లు ప్రభుత్వ భూమి గలదు అక్కడ కొంతమంది నాయకులు అక్రమంగా ఎమ్మార్వో ద్వారా పొజిషన్ సర్టిఫికెట్లు పొందడం జరిగింది గ్రామంలో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పలువురు ఇల్లు కోల్పోయారు దాన్ని సాకుగా చూపించి విలువైన ప్రభుత్వ భూమి ని కాజేయాలనీ కొందరు నాయకులు చూస్తున్నారు అదేవిధంగా బత్తలపల్లి ఎమ్మార్వో గారు ఏడు మందికి పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది కేవలం ఒకే సామాజిక వర్గం వ్యక్తులకు కేటాయించడం జరుగుతుంది అక్కడ ఇల్లు కోల్పోయిన వారిలో ఎస్సీ, బీసీలు కూడా ఉన్నారు కాబట్టి మీరు తగిన విచారణ జరిపి బహుజనులు కి అందరికీ న్యాయం చేయాలని కోరుకుంటున్నాను. అంతా ఒకే సామాజిక వర్గం వారే. జాతీయ రహదారి విస్తరణలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు ఇలా పలు సామాజిక వర్గాల వారు ఇళ్ల కోల్పోయారు. కానీ ప్రస్తుతం పట్టాలు పొందిన వారు, పొందేందుకు సిద్ధం గా ఉన్న వారంతా ఒకే సామాజిక వర్గం వారు కావడంతో ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీ సామా జిక వర్గాల వారు అభ్యంతరం తెలుపుతు న్నారు. ఒకే సామాజిక వర్గానికి పొజిషన్ సర్టిఫికెట్లు ఎలా మేము బహుజన్ సమాజ్ పార్టీ ధర్మవరం అంతేకాకుండా ఇప్పటికే గ్రామంలో రెండు ఇళ్ళు, స్థలాలు ఉన్నవారికి కూడా పట్టాలు ఇస్తారా.. అని ప్రశ్నిస్తున్నాము . అదేవిధంగా అక్కడే అనుకున్నటువంటి చింతవనంలో చెట్ల ను కొట్టేసి క రెండు ఎకరాలు భూమి ని కూడా ఆక్రమాలను గురిచేయడానికి ప్రయత్నిస్తున్నారు. మీరు తగిన విచారణ జరిపి ఎమ్మార్వో గారి పైన మరియు ఆక్రమిస్తున్న వారందరి పైన చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ ధర్మవరం కమిటీ మరియు వ్యవసాయ కార్మిక సంఘం తరపున మేము డిమాండ్ చేస్తున్నాము

## తోలుబొమ్మల తయారీ రంగంలో ప్రతిభ చూపిన మహిళ జ్యోతమ్మ

**ధర్మవరం మార్చి 7:** ధర్మవరం పురపాలక సంఘం యందు మెప్మా మహిళా సంఘాలకు సంబంధించిన సాయి నగర్ కాలనీవాసులైన శారదాంబ మహిళా పొదుపు సంఘం సభ్యురాలు శ్రీ మతి కే జ్యోతమ్మ తయారుచేసిన తోలుబొమ్మల తయారీ రంగంలోనూ, పారిశ్రామికవేత్తగాను మంచి ప్రతిభ చూపిన మిషన్ డైరెక్టర్ మెప్మా గుంటూరు వారు ప్రేరణ సఖికి ద్వారా సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పరిశ్రమ ఎంపికలో ధర్మవరం పురపాలక స్థాయిలో ఎంపిక కావడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రమోద్ కుమార్ చేతుని మీదుగా డ్రెస్ కోడ్ను అందజేయడం జరిగింది. జ్యోతమ్మ శ్రీ సత్యసాయి జిల్లాస్థాయిలో పుట్టపర్తి నందు జరుగు మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రేరణ సఖి ప్రశంసా పత్రమును అందుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ తోపాటు టిపిఆర్ఓ విజయభాస్కర్ రాయల్, సిబ్బంది అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.



## అక్రమ కుళాయిలు తక్షణమే రెగ్యులర్ చేసుకోవాలి

మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి




**బద్వేల్ మార్చి 7 (ప్రజాజ్యోతిన్యూస్)** పురపాలక సంఘం పరిధిలోని పూసల వాడ , శివానగర్ ,శ్రీ కృష్ణ దేవరాయ నగర్లో మునిసిపల్ మరియు సచివాయాలసిబ్బంది తో కమిషనర్ మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో చాలా వరకు అక్రమ కులాయిలు ఉన్నాయన్నారు. తక్షణమే అక్రమ కుళాయిలు రెగ్యులర్ చేయించుకోవాలన్నారు రెగ్యులర్ చేయించుకొని ఎడల తక్షణమే కుళాయిలు తొలగించాలని సిబ్బందికి సూచించారు. నీటి సరఫరా,వీధి లైట్లు ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ సమస్య లేకుండా చూడాలని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆయన సూచించారు. వీధులలో రోడ్డుమీదకి వచ్చేట్లుస్టెప్స్ కట్టిప్రజలకు అసౌకర్యం కలిగించరాదన్నారు. ప్రతి ఒక్కరు ప్లాన్ అప్రూవల్ అయిన తర్వాత ఇండ్లు కట్టుకుంటే సమస్యలు ఉండవని తెలిపారు. సకాలంలో అన్ని రకాల పన్నులు కట్టి పట్టణ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమములో కమీషనర్ తో పాటు మునిసిపల్ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారులతో గూగుల్ మీట్ :

ఏ డిఏ నాగరాజ




**బద్వేల్ మార్చి 7 (ప్రజాజ్యోతిన్యూస్)** బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల వ్యవసాయ అధికారులకు, ఆర్ఎస్కే సిబ్బందికి సహాయ వ్యవసాయ సంచాలకులు నాగరాజ గూగుల్ మీట్ ద్వారా అన్ని పథకాల గురించి రివ్యూ చేయడం జరిగింది, అందులో భాగంగా ముక్యంగా రైతు రిజిస్ట్రేషన్ గురించి అందరిని అడిగి పీఎం కిసాన్ నగదు తీసుకున్న రైతులు ఎంతమంది అందులో మీరు ఎన్ని చేసారు అని అడిగి మిగిలిన రైతులందరికి సోమవారం లోపల కంప్లీట్ చేయాలనీ సూచించారు, అలాగే ట్రాక్టర్ కు సంబందిన పరికరాలు అనగా రోటవెటర్స్, గొర్రులు, పవర్ టిల్లర్, పవర్ వీడర్లు, స్పేయర్స్ లాంటివి కావాల్సిన వారు సంబంధిత రైతు సేవకేంద్రం నందు నమోదు చేసుకోవాలన్నారు, పంటకోత ప్రయోగం లోని ఫారం 1, ఫారం 2 వెంటనే యాప్ లొ అప్లోడ్ చేయాలని సూచించారు, అలాగే అటెండన్స్ యాప్, సియం యాప్, క్రాప్ లైఫ్ సిస్టం యాప్ ప్రతి రోజు అప్డేట్ చేయాలని తెలియజేసారు. ఈ మీటింగ్ లొ నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు, రైతు సేవకేంద్ర సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శివమణి ఉపనయన మహోత్సవానికి
## మాజీ ఎమ్మెల్యే సత్తి దంపతులు

**తూర్పుగోదావరి జిల్లా మార్చి 07:** అనపర్తి మండలం రామవరం గ్రామానికి చెందిన బాదంపూడి సత్య శ్రీనివాస శర్మ మరియు శ్రీమతి అమ్మాజీ దంపతుల కుమారుడు శివమణి ఉపనయన మహోత్సవం రామవరం గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఘనంగా జరిగినది.ఈ వేడుకకు హాజరై వటువును ఆశీర్వదించిన అనపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు. వీరి వెంట సబ్బెళ్ల కృష్ణారెడ్డి, నల్లమిల్లి వెంకటరెడ్డి, సబ్బెళ్ల తిరపారెడ్డి తదితరులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్సీపీ) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రతిభ చూపిన మహిళా
## న్యాయవాది డా. జుకుర్ సుమలత

**ధర్మవరం మార్చి 7:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతిభ చూపిన సేవా భావం కల వారిలో ధర్మవరం మహిళా న్యాయ వాది డా. జుకుర్ సుమలత కే దక్కుతుంది.ఆమె సేవా రంగంలో, హ్యూమన్ రైట్స్ అంతర్జాతీయ స్థాయిలో ఉన్నతమైన పదవి పొందారు.నేషనల్ లీగల్ అడ్వైసరీ గా వున్నారు.పలు సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఒకవైపు న్యాయ వాది వృత్తి లో వుంటూ మరోవైపు నిరు పేద మహిళలకు సాయం అందించారు. సామాజిక సేవా రంగంలో అభ్యుదయం సాధించిన డా. జె. సుమలత ధర్మవరం కే గొప్ప పేరు తెచ్చారు.

## ధర్మవరం మున్సిపల్
## ప్రగతి కోసం ఎంతో కృషి చేసాము

ధర్మవరం మున్సిపల్ చైర్మన్ శ్రీ మతి కాచర్ల లక్ష్మి

**ధర్మవరం మార్చి 7:** చేనేత మహిళా రంగంలో మున్సిపల్ చైర్మన్ గా పదవి బాధ్యతలు నిర్వహిస్తూ చేనేత మహిళలకోసం సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో అమలు చేయడం జరిగిందని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ధర్మవరం మున్సిపల్ చైర్మన్ శ్రీ మతి కాచర్ల లక్ష్మి పేర్కొన్నారు.6 వార్డు అభివృద్ధి కోసం కృషి చేసి వార్డు ప్రజల అభిమానం సంపాదించారు. తమ వార్డులో అభివృద్ధి పనులు మొత్తం పూర్తి చేయడం జరిగిందన్నారు. 40 వార్డులలో చేనేత మహిళలు అందరికీ ఆమె అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసారు

## చేనేత మహిళల అభ్యున్నతి కోసం కృషి!

రాష్ట్ర తొగట వీర క్షత్రియ చేనేత సంఘం అధ్యక్షురాలు శ్రీమతి సురువు శ్రీ లత

**ధర్మవరం మార్చి 7:** రాష్ట్ర స్థాయి లో చేనేత మహిళల కు వారి అభ్యున్నతి కోసం కృషి చేస్తానని రాష్ట్ర తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షురాలు శ్రీ మతి సురువు శ్రీ లత తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె ఈ విషయం తెలిపారు. ఈ మేరకు గతంలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలిసినట్లు ఆమె శుక్రవారం తన ధర్మవరం పర్యటన లో ఈ విషయం తెలిపారు. చేనేత మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు ఆమె తెలియజేసారు.ఈ రంగం అభివృద్ధి కోసం పలు పథకాలు ముఖ్య మంత్రి కి సూచించినట్లు ఆమె పేర్కొన్నారు.

## త్వరలో ఉచిత ఆన్ లైన్ డీఎస్సీ కోచింగ్ ప్రారంభం

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

10 నుంచి దరఖాస్తుల స్వీకరణ

**అమరావతి మార్చి 7:** మెగా డీఎస్సీ నోటిఫికేషన్ త్వరలో వెలువడనున్న నేపథ్యంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో త్వరలో ఉచిత ఆన్ లైన్ డీఎస్సీ కోచింగ్ ప్రారంభించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ నెల 10 తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే 26 జిల్లా కేంద్రాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ప్రారంభించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇప్పుడు ఆన్ లైన్ ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ కు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

# బీజేపీ విజయాన్ని జీర్ణచుకోలేకే కాంగ్రెస్ విమర్శలు

**జగిత్యాల/పెగడపెల్లి :** పార్లమెంట్ ఎన్నికలు మొదలుకొని ఇప్పటివరకు దేశవ్యాప్తంగా జరిగిన ప్రతి ఎన్నికల్లో బీజేపీ విజయఢంకా మోగిస్తుంటే కాంగ్రెస్ పార్టీకి ఇక అధికారం కల్ల అని తట్టుకోలేక బిజెపి పార్టీపై నాయకులపై కాంగ్రెస్ మంత్రులు నాయకులు చౌకబారు విమర్శలు చేస్తూన్నారని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. శుక్రవారం పెగడపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు లోపాయికారి ఒప్పంద కుదుర్చుకున్నాయని బిఆర్ఎస్, బీజేపీ లోపాయికారి ఒప్పందందాన్ని కుదుర్చుకున్నాయని కాంగ్రెస్ పార్టీలు చేస్తున్న ఆరోపణలు చూసి తెలంగాణా ప్రజలు అసహ్యంచుకొని బీజేపీ పట్టం కట్టారని అన్నారు. బిజెపి కాంగ్రెస్ భావ సారూప్యత కలిగిన పార్టీలు కావని అలాంటప్పుడు ఎలా జతకట్టుతాయని బిఆర్ఎస్ ,కాంగ్రెస్ భావ సారూప్యత కలిగిన పార్టీలు కాబట్టి గతంలో పొత్తుపెట్టుకొని గెలిచి రాష్ట్రములో కేంద్రంలో అధికారం పంచుకున్నాయని గుర్తు చేశారు. బిఎస్పీ నుంచి పోటీ చేసిన ప్రసన్న హరికృష్ణ చివరి క్షణం వరకు కాంగ్రెస్ నుండి పోటీ చేయాలని ఆశించి బంగపడ్డారని గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా డబ్బులు తరలిస్తుండగా దొరికి పోయినా విషయం తెలంగాణా మేధావులు మరచిపోలేదన్నారు. తెలంగాణా లో అధికారంలోకి రావడానికి ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో విఫలం అయినందున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓడిపోతాడని ముందే తెలుసుకొని ముఖ్యమంత్రి ప్రచార సభలో నరేందర్ రెడ్డి ఓడిపోయినా కాంగ్రెస్ పార్టీకి జరిగే నష్టం ఏమిలేదని అభద్రతభావం వ్యక్తం చేసి పరోక్షంగా హరికృష్ణకు మద్దతు తెలుపగానే మరుసటి రోజునే బిఆర్ఎస్ పార్టీ ప్రసన్న హరికృష్ణ బీసీ బిడ్డ కాబట్టి బిఆర్ఎస్ మద్దతు తనకే అని ప్రకటించడం బిఆర్ఎస్ ,కాంగ్రెస్ ఒక్క తాను ముక్కలేనని మేధావులు అర్థం చేసుకొని ఉపాధ్యాయ,గ్రాడ్యుయేట్స్ సమస్యల పరిష్కరానికి బిజెపికి మద్దతుగా ఓటేసి గెలిపించారని అన్నారు. గత ప్రభుత్వంలో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ లో చేరితే ఇప్పుడు బిఆర్ఎస్ లో గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతున్నప్పుడు ఎవరు ఎవరికీ లోపాయికారిగా వ్యవహారించారో తెలుసుకోవాలన్నారు.ఎస్ఎల్బీసీ టన్నెల్ లో 8 మంది కార్మికులు గతకొన్ని రోజులుగా కనిపించకుండ పోతే మంత్రి కొండా సురేఖకి భావోద్వేగం కలుగలేదు కానీ తన ఇంటి కుక్క చనిపోతే భావొద్వేగానికి గురై అంత్యక్రియలు జరిపిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి కుక్కకు ఉన్న విలువ మనుషులకు లేదని ఎద్దేవాచేశారు.తెలంగాణాలో ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చిన బీజేపీకి పట్టం కట్టడానికి సిద్దంగా ఉన్నారని అనడానికి ఇది నిదర్శనం అని అన్నారు.ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు గంగుల కొమురెల్లి, సాయిల్ల తిరుపతి బీజేవైఎం నాయకులు ఓరుపుల అంజి, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళల సంక్షేమం కోసమే శుక్రవారం సభ

**ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దు**
**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ :** మహిళల సమస్యలు పరిష్కరించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు శుక్రవారం సభ ద్వారా సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. కరీంనగర్ లోని జగ్జీవన్ రావ్ కాలనీ అంగన్ వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మహిళలతో మాట్లాడారు. అంగన్ వాడీ కేంద్రంలో జరిగే ఈ సభకు వస్తే మహిళలకు అన్ని ఆరోగ్య విషయాలు తెలుస్తాయన్నారు. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, ఊరు.. తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలు తమ భోజనంలో అన్ని పోషక పదార్థాలు ఉండేలా చూసుకోవాలన్నారు. గర్భిణీగా నిర్ధారణ అయినప్పటి నుంచి మొదటి వెయ్యి రోజులు పోషకాహారం తీసుకుంటేనే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. సమతుల్య ఆహారం తీసుకుంటే మందుల అవసరం ఉండదని.. గర్భిణులు తప్పనిసరిగా కాల్షియం, ఐరన్ మాత్రలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా 54 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా అందిస్తున్నామని.. మహిళలు విధిగా ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ పరీక్షలే ప్రైవేట్ ఆసుపత్రిలో చేయించుకుంటే రూ.40 వేలకు పైగా ఖర్చు అవుతాయన్నారు. బీపీ, షుగర్, రక్తహీనత తదితర వైద్య పరీక్షలతో పాటు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు కూడా చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలతో పాటు అన్ని రకాల మందులు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలను ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా మార్చి నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు, ప్రాథమిక పాఠశాలలకు పిల్లలను పంపించాలని సూచించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలించారు.

**ప్రాథమిక పాఠశాల సందర్శన**

కిసాన్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించారు. బోధనా తీరును అడిగి తెలుసుకున్నారు. పలు పాఠ్యాంశాలను ప్రశ్నించగా చిన్నారులు సరైన సమాధానం చెప్పడంతో కిసాన్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా షూ పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ పాఠశాలలోనే అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయడం కోసం అదనపు గది నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యువో సబిత, మెప్మా పీడీ వేణుమాధవ్, డిప్యూటీ డిఎంహెచ్వో సుజాత, డిసిపిఓ పర్వీన్, పిఓ సనా తదితరులు పాల్గొన్నారు.

# గర్భవతుల నమోదు 100% పూర్తి చేయాలి





**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**
**జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష సమావేశం**

**జగిత్యాల :** జిల్లాలో గర్భవతుల నమోదు 100% పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధికారులకు ఆదేశించారు.. శుక్రవారం స్థానిక సమీకృత జిల్లా సముదాయాల కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ పనితీరుపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భవతుల నమోదు 100% చేయాలని సూచించారు. అందరికీ టీడీ వ్యాక్సిన్ వేయవలేనని తెలిపారు. గర్భవతిగా నమోదైనప్పటి నుండే గవర్నమెంట్ ఇన్స్టిట్యూషన్ లో డెలివరీలకు ప్రోత్సహించాలని సూచించారు.. ఎక్కువగా సహజ ప్రసవాలు చేసినట్లయితే తల్లి బిడ్డల ఆరోగ్యం బాగుండి త్వరగా పనులు చేసుకోగలుగుతారని తెలిపారు. వైద్యాధికారులు ఈ విషయం మీద ఎక్కువ శ్రద్ధ చూపాలని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అదేవిధంగా రానున్న ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్యాధికారులకు విషయ సూచన చేశారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తోపాటు సబ్ సెంటర్లలో తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లు నిల్వ ఉంచుకోవాలని సూచించారు. ఉపాధి హామీ కూలీలకు అంగన్వాడి పిల్లలకు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సరిపడా వారి ప్యాకెట్లు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సమీయుద్దీన్, డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ,డాక్టర్ ఏ శ్రీనివాస్, డాక్టర్ జైపాల్ రెడ్డి, వైద్య అధికారులు అన్ని రకాల సూపర్వైజర్లు, పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జల దోపిడీపై సీఎం రేవంత్ రెడ్డి మొద్దు నిద్ర వీడాలి

**మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు**

**హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జల దోపిడీపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మొద్దు నిద్ర వీడాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. బనకచర్ల ద్వారా 200 టీఏంసీల కృష్ణా నీళ్ల తరలింపు కోసం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కుట్ర చేస్తుంటే రేవంత్ రెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నారని హరీశ్‌రావు ప్రశ్నించారు. బనకచర్ల ద్వారా గోదావరి వరద జలాలనే తీసుకువెళ్తున్నాం, తెలంగాణకు నష్టం లేదు అని ఏపీ నీళ్ల మంత్రి అంటే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ మౌనం వహించడం వెనుక అంతర్యమేంటని ప్రశ్నించారు. మూడు నెలలుగా నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి రోజుకు 10వేల క్యూసెక్కులను ఏపీ తరలించుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం మౌనంగా ఉందన్నారు. గోదావరి, కృష్ణా నీటిలో తెలంగాణ వాటాను ఏపీ ఇష్టారాజ్యంగా తరలలించే కుట్రలు చేస్తుంటే ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, ఉత్తం కుమార్ రెడ్డి సహా ఒక్క నాయకుడికి పట్టింపు లేదు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు."బనకచర్ల తో తెలంగాణకు ఏమి నష్టం" అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంగా మాట్లాడి మూడు రోజులైనా ఒక్కరూ గట్టిగా స్పందించలేదు. తెలంగాణ నీటి ప్రయోజనాలు ఈ సర్కారుకు పట్టవా? అక్రమంగా నీటిని తరలించుకు పోతుంటే మొద్దు నిద్రలో ఉంటారా..? చంద్రబాబును అడ్డుకునే ధైర్యం, కేంద్రాన్ని అడిగే దమ్ము కాంగ్రెస్, బీజేపీ ఎంపీలకు లేదా? చంద్రబాబుతో బీజేపీ, రేవంత్ దోస్తీ చేస్తూ తెలంగాణను మోసం చేస్తారా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.బాబు, రేవంత్, బీజేపీ మధ్య లోపాయికార ఒప్పందం ఏమిటి? బిఆర్ఎస్ పార్టీ గొంతెత్తినా మీకు చలనం కలగదా? కాంగ్రెస్, బిజెపి తీరు తెలంగాణ తాగు, సాగు నీటి రంగానికి గొడ్డలి పెట్టుగా మారుతున్నది. తెలంగాణ ప్రయోజనాల కోసం బిఆర్ఎస్ పార్టీ పడుతున్న ఆరాటం మీకు ఎలాగూ అర్థం కాదు, కనీసం మీడియాలో వస్తున్న కథనాలను చూసైనా కదలండి. ఇప్పటికైనా ఏపీ ప్రభుత్వ జల దోపిడీని అడ్డుకోండి. కేంద్రాన్ని నిలదీయండి. రేవంత్ సహా బిజెపి ఎంపీలు, కేంద్ర మంత్రులు మౌనం వీడండి! అని హరీశ్‌రావు సూచించారు.



## బిల్లులు రాలేదని పంచాయితీ ట్రాక్టర్ను ఇంటికి తీసుకెళ్లిన మాజీ సర్పంచ్

**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెం గ్రామంలో తన బిల్లులు రాలేదని గ్రామ పంచాయితీ ట్రాక్టర్ను మాజీ సర్పంచ్ తన ఇంటికి తీసుకుపోయాడు. తాను సర్పంచ్ పదవిలో ఉన్నప్పుడు ట్రాక్టర్ను ఫైనాన్స్కి తెచ్చానని, పంచాయితీ కార్యదర్శి కిస్తీలు కట్టక పోవడంతో తన సిబిల్ స్కోర్ పోతుందని ఆవేదన వ్యక్తం చేసారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్ను ఇంటికి తీసుకెళ్లిన మాజీ సర్పంచ్పై స్థానిక పోలీసులకు కార్యదర్శి పిర్యాదు చేసాడు.

## మహిళలు అన్ని రంగాల్లో ప్రావీణ్యం సాధించాలి

**తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి -లక్ష్మణ్**

**జగిత్యాల :** ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ప్రావీణ్యం సాధించి తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకోవాలని జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి -లక్ష్మణ్ సూచించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో ధన్వంతరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజునే కాకుండా ప్రతీ రోజు మహిళలు వారి అభివృద్ధిని గుర్తు చేసుకోవాలని అన్నారు. మహిళలు తలుచుకుంటే కానిదేది లేదని, ప్రతీ మహిళ సమాజాన్ని నడిపించే శక్తిగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## మండుటెండల్లో కూడా చెరువులు మత్తడి దూకిన ఘనత కేసీఆర్ ది

**కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తిగా ఎండిపోయిన చెరువులు**




**జగిత్యాల :** కెసిఆర్ ప్రభుత్వంలో మండుటెండల్లో కూడా మత్తడు దూకి చివరి ఆయకట్టు వరకు నీరు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెందిందనిజిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత -సురేష్ అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం వంజేరపల్లె గ్రామంలోని పూర్తిగా ఎండిపోయిన ఉప్పు కుంట చెరువు ను నాయకులు, రైతులతో కలిసి జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ సందర్శించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో మండుటెండల్లో కూడా మత్తడు దూకి చివరి ఆయకట్టు వరకు నీరు అందించిన ఘనత కేసీఆర్ కి చెందిందని అన్నారు. చెరువు పూర్తిగా ఎండిపోవడం వల్ల దాదాపు 200 ఎకరాల పొలాలు పొట్ట దశల్లోనే ఎండిపోతున్నాయని, వెంటనే పొలాలకు నీరు అందించాలని సంబంధిత అధికారులకు ఫోన్లో మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి పంట పొలాలకు నీరు అందించిన రైతన్నల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పశువులు తాగడానికి కూడా కనీసం నీళ్లు లేవని గొర్ల కాపర్లు తమ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద రావు ,నాయకులు కమలాకర్ రావు,రవి,రాజు,తిరుపతి,మహేష్ గంగారెడ్డి, శంకర్, సురేష్,హరీష్ యాదవ్ సంఘ అధ్యక్షుడు ధర్మయ్య, రైతులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం మహిళా ప్రధాన కార్యదర్శిగా ఎల్ శ్రావణి నియామకం

**హైదరాబాద్ :** బీసీ సంక్షేమ సంఘం మహిళా ప్రధాన కార్యదర్శిగా ఎల్ శ్రావణి నియమితులయ్యారు ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల విద్య ఉద్యోగ రిజర్వేషన్ల పెంపు పట్ల హర్షం వ్యక్తం చేశారు.. నిన్న మంత్రివర్గ సమావేశంలో బీసీల విద్యా, ఉద్యోగ మరియు స్థానిక సంస్థల రిజర్వేషన్లను 42 శాతంకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఈ పెంచుతున్న రిజర్వేషన్లను అమలు జరిగే వరకూ కట్టుదిడ్డమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పెంపుదల వరకు ఓకే.ఇక జనాభా లెక్కల విషయంలో ప్రభుత్వం ఇంతవరకు సరైన స్టాండ్ తీసుకోలేదు. పకడ్బందీ చర్యలు తీసుకోలేదు. లోప బూయిష్టమైన విధానాలు అవనందించింది.1. కొశ్చనీర్ 77 పాయింట్లు చేశారు. 4 పాయింట్లతో సరిపోతుంది.2. మొత్తం ప్రభుత్వం యంత్రంగాన్ని వినియోగించుకోలేదు. కేవలం నామాత్రంగా ఔట్సోర్సింగ్ వాళ్లను వినియోగించారు. వీరు శ్రద్ధ తీసుకోలేడు.3 రాష్ట్రంలో మొత్తం జనాభా 4 కోట్ల కోట్లకు 10 లక్షల వరకు యున్నట్లు వివిధ ప్రభుత్వ నివేదిక ద్వారా తెలుస్తుంది. ఓటర్ లిస్టు, ప్రకారం పాఠశాల, జూనియర్ కాలేజీ విద్యార్థుల జాబితా ప్రకారం 4 కోట్ల 10 లక్షల ఉన్నారు. ఆధార్ నెంబర్ జాబితా ప్రకారం 4. కోట్ల 10 లక్షలు తేలింది. గ్రోత్ రేటు ప్రకారం 4 కోట్లకు పైగా యుంది. కానీ మొన్న సర్వేలో 3 కోట్ల 55 లక్షల మంది తేలింది ఏ ఒక్క చూసిన 4 కోట్లపై రాష్ట్ర జనాభా ఉన్నది. ఇది సరికాదు. ఈ సర్వేలో కేవలం 15 లక్షల మంది కలిశాయి. రీ సర్వే విదాను తప్పు.4. 0 సర్వేలో పొరపాటు జరగకుండా పగడ్బందీగా జరపాలని కోరాము. కానీ చేయలేదు. గతంలో కులగణనలో మిగిలిపోయిన వారు ఈనెల 16 నుంచి 28 వరకు ఆన్ లైన్ టోల్ ఫ్రీ తో నమోదు చేసుకోవాలని కోరారు. చేశారు కానీ 15 లక్షల మంది మాత్రమే రెస్పాన్స్ అయ్యారు. దీని వలన లక్ష్యం నెరవేరదు. రి సర్వే శాస్త్రీయంగా నిర్వహించాలి. కానీ చేయాలి. మొత్తం ప్రభుత్వ యంత్రాంగం, ప్రభుత్వ ఉద్యోగాలను ఉపయోగించుకోలేదు. ఈ కార్యక్రమంలో నీల వెంకటేష్, జనార్ధన్, సుధాకర్, నందగోపాల్ రామకృష్ణ, శ్రీకాంత్ గౌడ్, జయంతి, అనంతయ్య ప్రణీత, సునీత, పృథ్వి రాజేందర్ హరీష్ రాజ్ కుమార్ వేణు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ సర్కారు గారడీలో సామాన్యులే సమిధలు

**అధికారంలోకి వచ్చిన ఏడాదిలో లక్షన్నర కోట్ల అప్పులు**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్కేటీఆర్**



**హైదరాబాద్ :** రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పడిపోవడంపై రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం కోసం ఎల్ఆర్ఎస్ రద్దు చేస్తామంటారు, అధికారం దక్కాక ఆదాయం కోసం ఎల్ఆర్ఎస్ ముద్దు అంటారని మండిపడ్డారు. హైడ్రా, ఆర్ఆర్ ట్యాక్స్ పేరుతో హైదరాబాద్‌లో అరాచకం సృష్టించారని విమర్శించారు. మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చివేశారని మండిపడ్డారు. ఫలితంగా రిజిస్ట్రేషన్లు పాతాళానికి పడిపోయాని ధ్వజమెత్తారు. ఆదాయం అడుగంటడంతో ప్రభుత్వ ఖజానా ఖాళీ అయిపోయిందని చెప్పారు.అధికారంలోకి వచ్చిన ఏడాదిలో లక్షన్నర కోట్ల అప్పులు చేశారని, హామీల అమలు మాత్రం గాల్లో కలిసిపోయిందని మిమర్శించారు. కాంగ్రెస్ 15 నెలల పాలన నిర్వాకం మూలంగా రియల్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ సర్కారు గారడీలో సామాన్యులే సమిధలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



# సొరకాయ ఆరోగ్య ప్రయోజనాలు

సొరకాయ అనేది ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే కూరగాయ. దీని అధిక నీటిశాతం, పీచు పదార్థం, యాంటీఆక్సిడెంట్లు శరీరానికి మంచి పోషకాలను అందిస్తాయి. బరువు తగ్గడానికి, జీర్ణక్రియ మెరుగుపరచడానికి, గుండె ఆరోగ్యానికి, చర్మ సౌందర్యానికి ఇది ఉపయోగకరం. రోజువారీ ఆహారంలో దీన్ని చేర్చుకోవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. సొరకాయ అనేది పౌష్టిక విలువలతో నిండిన అద్భుతమైన కూరగాయ. దీని అధిక నీటిశాతం, పీచు పదార్థం, పుష్కలంగా ఉండే యాంటీఆక్సిడెంట్ల వల్ల ఇది ఆరోగ్యానికి ఎంతో మంచిది. రోజువారీ ఆహారంలో సొరకాయను చేర్చడం ద్వారా శరీరానికి పలు ప్రయోజనాలు పొందవచ్చు. సొరకాయలో 90 శాతం కంటే ఎక్కువ నీరు ఉంటుంది. ఇది ముఖ్యంగా వేడి వాతావరణంలో శరీరాన్ని తగినంత హైడ్రేటెడ్‌గా ఉంచేందుకు మంచి కూరగాయ. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో ఇది సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు కూడా దూరంగా ఉంటాయి. సొరకాయలో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఇది ప్రేగుల కదలికలను మెరుగుపరచి మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. మంచి జీర్ణక్రియ కోసం సొరకాయ సహాయం చేస్తుంది. దీని వల్ల ప్రేగులలో గట్ మైక్రోబయోమ్ సరిగ్గా పనిచేస్తుంది. సొరకాయ తక్కువ కేలరీలతో, అధిక ఫైబర్‌తో ఉంటుంది. ఇది కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. కాబట్టి తిన్న ఆహార పరిమాణాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. సొరకాయ సహజ మూత్రవిసర్జనగా పనిచేస్తూ, అదనపు నీరు, విషపదార్థాలను శరీరంలో నుండి బయటకు పంపుతుంది. సొరకాయ తక్కువ గ్లైసెమిక్ సూచిక కలిగి ఉంటుంది. ఇది మధుమేహం ఉన్నవారికి మంచి ఎంపిక. దీనిలో ఉండే ఫైబర్ గ్లూకోజ్ శోషణను నెమ్మదిస్తుంది. కాబట్టి రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పెరగకుండా కాపాడుతుంది. సొరకాయలో పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తపోటును తగ్గించడంలో, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. ఇందులో ఉన్న మొక్కల స్టెరాల్స్ గుండె ఆరోగ్యానికి మద్దతు ఇస్తాయి. సొరకాయ ఆయుర్వేదంలో కాలేయాన్ని రక్షించే లక్షణాల కోసం వాడతారు. ఇది విషపదార్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. కాలేయ సంబంధిత వ్యాధులు, ముఖ్యంగా కొవ్వు కాలేయ వ్యాధి తగ్గించడంలో సహాయపడుతుంది. సొరకాయలో కోలిన్ అనే పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఇది మెదడు పనితీరుకు మద్దతు ఇస్తుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గించడంలో సహాయపడుతుంది. సొరకాయ రసం కొన్నిసార్లు నిద్రలేమి, మానసిక అలసటకు సహజ చికిత్సగా ఉపయోగిస్తారు. సొరకాయలో విటమిన్ సి, జింక్, యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి చర్మం వృద్ధాప్యాన్ని తగ్గించి, జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. మొటిమలు, చర్మం మంటలను తగ్గించడంలో కూడా ఉపయోగకరంగా ఉంటుంది. సొరకాయ సహజ మూత్రవిసర్జనగా పనిచేస్తుంది. దీనివల్ల శరీరంలోని విషపదార్థాలు బయటకు పంపడంలో సహాయపడుతుంది. మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. అయితే మూత్రపిండాల దీర్ఘకాలిక వ్యాధి ఉన్నవారు దీన్ని మితంగా తీసుకోవాలి.

## ఆహారంలో, తాగే నీటిలో మైక్రోప్లాస్టిక్‌లు!



మైక్రోప్లాస్టిక్‌లు మనం తినే ఆహారంలో, తాగే నీటిలో ఉంటాయన్న విషయం మీకు తెలుసా..? ఇవి చాలా చిన్న కణాలుగా ఉండి మన శరీరంలో చేరే అవకాశం ఉంది. కానీ కొన్ని చిన్న మార్పుల ద్వారా మైక్రోప్లాస్టిక్‌ల ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు. మైక్రోప్లాస్టిక్‌లు మన ఆహారం నీటిలో ఉన్నాయని మీకు తెలుసా..? వీటిని పూర్తిగా నివారించడం కష్టమే.. కానీ కుళాయి నీరు త్రాగడం, ప్లాస్టిక్ ప్యాకేజింగ్ ఆహారాన్ని తగ్గించడం, తక్కువ ప్రాసెస్ చేసిన ఆహారం తీసుకోవడం వల్ల ఈ ఎక్స్‌పోజర్‌ను తగ్గించవచ్చు. ఈ చిన్న మార్పులు మీ ఆరోగ్యాన్ని సురక్షితంగా ఉంచుతాయి. మైక్రోప్లాస్టిక్‌లు మనం తీసుకునే గాలి, నీరు, ఆహారంలోనే కాకుండా మన రక్తం, ఊపిరితిత్తులు, మెదడులో కూడా చేరుతాయని పరిశోధకులు కనుగొన్నారు. వీటిని పూర్తిగా నివారించడం అసాధ్యం అయినప్పటికీ.. తీసుకునే మైక్రోప్లాస్టిక్‌ల పరిమాణాన్ని తగ్గించడానికి కొన్ని దశలు ఉన్నాయి.వాషింగ్టన్ పోస్ట్ ప్రకారం.. బాటిల్ నీటిలో మైక్రోప్లాస్టిక్‌ల భారీ వనరులు ఉన్నాయని తేలింది. ఒక లీటరు బాటిల్ నీటిలో 240,000 చిన్న ప్లాస్టిక్ ముక్కలు ఉంటాయని తేలింది. ఇవి కనబడనంత చిన్నవి. కుళాయి నీటిలో కూడా మైక్రోప్లాస్టిక్‌లు ఉంటాయి. కానీ తక్కువ పరిమాణంలో ఉంటాయి. కుళాయి నీరు బాటిల్ నీటితో పోలిస్తే ఎక్కువ సురక్షితంగా ఉంటుంది. మంచి నీటి ఫిల్టర్ 90 శాతం వరకు మైక్రోప్లాస్టిక్‌లను తొలగించగలదు. కానీ ప్లాస్టిక్ పైపులు లేదా కంటైనర్‌లను వేడి చేయడం ద్వారా విషపూరిత రసాయనాలు విడుదల అవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలా మంది ప్లాస్టిక్ కంటైనర్లలో ఆహారాన్ని నిల్వ చేసి మైక్రోవేవ్‌లో వేడి చేస్తారు. ఇది ప్రమాదకరం. ప్లాస్టిక్ వేడి చేయడం వల్ల మిలియన్ల కొద్దీ మైక్రోప్లాస్టిక్ కణాలు ఆహారంలోకి చేరుతాయి. బదులుగా గాజు లేదా సిరామిక్‌లను ఉపయోగించడం ఉత్తమం.నైలాన్ టీ బ్యాగులు వేడి నీటిలో నానబెట్టినప్పుడు పెద్దమొత్తంలో మైక్రోప్లాస్టిక్ కణాలు విడుదలవుతాయి. దీని వల్ల ప్రతి కప్పులో చిన్న ప్లాస్టిక్ ముక్కలు ఉంటాయి. కనుక టీ బ్యాగులకి బదులుగా లూజ్-లీఫ్ టీ వాడటం ఉత్తమం. మైక్రోప్లాస్టిక్‌లు ప్రతి చోటా ఉన్నప్పటికీ.. తాజా ఆహారం తీసుకోవడం, గాజు కంటైనర్లు వాడటం, ఫిల్టర్ చేసిన నీరు త్రాగడం వంటి మార్పులు ఎక్స్‌పోజర్‌ను తగ్గించడంలో సహాయపడతాయి.

## ఖాళీ కడుపుతో యాపిల్ తింటున్నారా..



ఒక్కో పండుకు ఒక్కో రకమైన ఆరోగ్య ప్రయోజనాన్ని కలిగించే గుణం ఉంటుంది. అందులోనూ ఖరీదైన పండుగా భావించే యాపిల్స్ ను కచ్చితంగా రోజుకి ఒకటైనా తినాలంటారు. అయితే ఈ పండును ఏ సమయంలో తీసుకోవాలనేది కూడా చాలా ముఖ్యమట. ఒక్కో సమయంలో తినడం వల్ల యాపిల్ నుంచి వివిధ రకాల పోషకాలు శరీరానికి అందుతాయని అంటున్నారు. రోజుకో యాపిల్ పండు తింటే డాక్టర్ తో పనిలేదంటారు. ప్రతిరోజూ ఒక ఆపిల్ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. యాపిల్ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఊపిరితిత్తులు డ్యామేజ్ అవకుండా చూస్తాయి. ఊపిరితిత్తుల్లో పేరుకుపోయే కఫాన్ని కరిగిస్తాయి. దీంతోపాటు ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీని వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులు రావు. అలాగే దగ్గు, జలుబు, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. ఖాళీ కడుపుతో ఆపిల్ తినడం వల్ల శరీరం ఆపిల్‌లోని ముఖ్యమైన పోషకాలను సులభంగా గ్రహించగలదు. వాటిలో ప్రోటీన్, ఐరన్ మరియు విటమిన్లు పుష్కలంగా ఉండటం వల్ల ఇవి మీ శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. మీరు మీ బరువును నియంత్రించుకోవాలనుకుంటే, ఉదయం ఖాళీ కడుపుతో ఒక ఆపిల్ తినండి. ఇందులో ఉండే ఫైబర్ ఎక్కువసేపు ఆకలిని అణిచివేస్తుంది. ఇది అతిగా తినడం నిరోధిస్తుంది మరియు బరువు తగ్గడానికి సహాయపడుతుంది యాపిల్స్‌లో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో ఒక ఆపిల్ తినడం వల్ల కడుపు శుభ్రంగా ఉండి జీర్ణవ్యవస్థ బలోపేతం అవుతుంది. యాపిల్స్‌లో ఫైబర్, విటమిన్ సి మరియు పొటాషియం ఉంటాయి. అవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఈ విటమిన్లు రక్తపోటును నియంత్రిస్తాయి. ఇవి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా సహాయపడతాయి. ఆపిల్ తొక్కలో క్వెర్సెటిన్ అనే ఫ్లేవనాయిడ్ ఉంటుంది. ఇది శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. దీన్ని తొక్కతో కలిపి తినడం మంచిది. దీనివల్ల శరీరానికి ఉపశమనం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఆపిల్ తినడం వల్ల శరీర రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఇందులో విటమిన్ సి మరియు ఇతర పోషకాలు ఉంటాయి. అవి శరీరానికి వ్యాధులతో పోరాడటానికి బలాన్ని ఇస్తాయి. ఆపిల్ తినడానికి ఉత్తమ సమయం ఉదయమే అంటున్నారు నిపుణులు. ఇందులో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల, జీర్ణక్రియకు సహాయపడుతుంది. ముఖ్యంగా పెక్టిన్, ఇది ప్రేగు కదలికలను ప్రేరేపించడంలో సహాయపడుతుంది మరియు ఉదయాన్నే తింటే శరీరం దీని పోషకాలను బాగా గ్రహించగలుగుతుంది.

## షుగర్ ఉన్నవారు రైస్‌కి బదులుగా రోటీ తింటున్నారా?




ప్రస్తుత రోజుల్లో షుగర్ సమస్య అనేది చాలా మందిని బాధిస్తున్న సమస్యగా మారింది. ఇది ఒకసారి వచ్చాక దాన్ని కంట్రోల్ చేయడం చాలా కష్టం. అయితే మన ఆహారంలో మార్పులు చేసుకోవడం ద్వారా దీన్ని కొంత వరకు నియంత్రించుకోవచ్చు. చాలా మంది రెగ్యులర్‌గా అన్నం తినడం తగ్గించి బదులుగా రోటీలను తీసుకోవడం మొదలుపెడుతున్నారు. ఎందుకంటే రైస్ లో ఉన్న అధిక కార్బోహైడ్రేట్స్ రక్తంలో షుగర్ లెవల్స్‌ను ఒక్కసారిగా పెంచేస్తాయి. అందుకే రోటీ తినడం ద్వారా అదుపులో ఉంచవచ్చని భావిస్తున్నారు. కానీ రోటీని కూడా తగిన విధంగా తయారు చేసుకోవాలి. అలా చేయకపోతే రోటీ తిన్నా ప్రయోజనం ఉండకపోవచ్చు. చాలా మంది మార్కెట్లో దొరికే పిండి ఉపయోగించి రోటీలు తయారు చేస్తారు. కానీ కొన్ని బ్రాండెడ్ పిండుల్లోనూ కల్తీ ఉండే అవకాశం ఉంది. అందువల్ల గోధుమలతో నిత్యం స్వచ్ఛమైన పిండిని తయారు చేసుకొని రోటీలు చేయడం ఉత్తమం. నిజమైన గోధుమ పిండితో చేసిన రోటీలు రక్తంలో గ్లూకోజ్‌ను తక్కువ వేగంతో అబ్జార్బ్ చేస్తాయి. అంటే రక్తంలో షుగర్ లెవల్స్ ఒక్కసారిగా పెరగకుండా నియంత్రితంగా ఉండేలా చేస్తాయి. అంతేకాకుండా ఈ పిండిలో ఫైబర్ అధికంగా ఉండటంతో జీర్ణక్రియ బాగా మెరుగవుతుంది. కేవలం గోధుమ పిండితో కాకుండా రోటీల పోషక విలువలను మరింత పెంచేందుకు కొన్ని ప్రత్యేకమైన పదార్థాలను కలపాలి. ఉదాహరణకు బాదం పిండి, కొబ్బరి పిండి, శనగపిండి వంటి లో-కార్బ్ పిండులను గోధుమ పిండిలో మిక్స్ చేస్తే మరింత ఆరోగ్యకరంగా మారుతాయి. ఇవి రక్తంలో గ్లూకోజ్ లెవల్స్‌ను నియంత్రించడంతో పాటు ప్రోటీన్లను అందిస్తాయి. బాదం పిండిలో హెల్తీ ఫ్యాట్స్, ప్రోటీన్లు ఉంటాయి. ఇవి బ్లడ్ షుగర్ లెవల్స్‌ను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. రోటీలను మరింత ఆరోగ్యంగా మార్చేందుకు అవిసె గింజల పొడి లేదా చియా విత్తనాల పొడిని ఉపయోగించవచ్చు. ఈ విత్తనాల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, ఫైబర్, ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడటమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. ఈ విత్తనాలను మెత్తగా పొడి చేసి తక్కువ పరిమాణంలో పిండిలో కలిపి రోటీలు తయారు చేసుకోవచ్చు. కావాలంటే ఎంతైనా ఆరోగ్యకరంగా రోటీలను తయారు చేసుకోవచ్చు. కానీ వాటిని తినే విధానం కూడా చాలా ముఖ్యం. ఎక్కువ పరిమాణంలో తినడం వల్ల రక్తంలో షుగర్ స్థాయిలు పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే పెద్ద రోటీల బదులుగా చిన్న సైజ్ రోటీలను తినాలి. దీనికి తోడు ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు, కూరగాయలను కూడా భోజనంలో చేర్చాలి. ఇలా చేయడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవచ్చు. రోటీలను తినేటప్పుడు దానితో పాటు తీసుకునే కూరలు కూడా చాలా ముఖ్యం. ఎక్కువగా కూరగాయలతో తయారు చేసిన సబ్జీలు, పెసరపప్పు, శనగపప్పు వంటి ప్రోటీన్ ఫుడ్‌ను రోటీతో కలిపి తింటే మరింత ఆరోగ్యకరంగా ఉంటుంది.

# బిజినెస్

## 74,000 పైకి సెన్సెక్స్
## రూ.4.54 లక్షల కోట్ల సంపద వృద్ధి




ముంబై: భారత స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు వరుసగా రెండో రోజూ లాభపడ్డా యి. గురువారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 609.86 పాయింట్లు బలపడి 74,340.09 వద్దకు చేరుకుంది. నిఫ్టీ 207.40 పాయింట్ల వృద్ధితో 22,544.70 వద్ద స్థిరపడింది. అంతర్జాతీయ మార్కె ట్లో ముడి చమురు ధరలు గణనీయంగా తగ్గిన నేపథ్యంలో మార్కెట్ దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లలో జోరుగా కొనుగోళ్లు జరగడంతోపాటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫల విషయంలో కాస్త మెత్తబడటం మార్కెట్ ర్యాలీకి దోహదపడ్డాయి. ఈక్విటీ మదుపరుల సంపదగా పరిగణించే బీఎసఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4.54 లక్షల కోట్ల మేర పెరిగి రూ.397.58 లక్షల కోట్లకు చేరుకుంది. నయారా ఎనర్జీ (గతంలో ఎస్సార్ ఆయిల్) తన మైనారిటీ షేర్‌హోల్డర్ల నుంచి 2.59 కోట్ల షేర్లను ఒక్కొక్కటీ రూ.731 చొప్పున తిరిగి కొనుగోలు (బైబ్యాక్) చేయనున్నట్లు తెలిపింది. ఐఐఎఫఎల్ క్యాపిటల్ సర్వీసెస్ అనుబంధ విభాగమైన ఐఐఎఫఎల్ ఫెసిలిటీస్ సర్వీసెస..ఓపెన్ మార్కెట్లో బ్లాక్ డీల్ ద్వారా హైదరాబాద్‌కు చెందిన అవంతి ఫీడ్స్‌లో మరో 4.4 శాతం వాటాను రూ.470 కోట్లకు దక్కించుకుంది. ఈ మంగళవారం కూడా ఐఐఎఫఎల్ సర్వీసెస్ అవంతీ ఫీడ్స్‌లో 4.4 శాతం వాటాను రూ.435 కోట్లకు కొనుగోలు చేసింది. ప్రముఖ రియల్టీ కంపెనీ సత్వ గ్రూప్, అంతర్జాతీయ ప్రైవేట్ ఈక్విటీ దిగ్గజం బ్లాక్‌స్టోన్ స్పాన్సర్లుగా ఉన్న నాలెడ్జ్ రియల్టీ ట్రస్ట్.. రీట్స్ (రియల్ ఎస్టేట్ ఇన్వెస్టమెంట్ ట్రస్ట్) పబ్లిక్ ఇష్యూకు అనుమతి కోరుతూ సెబీకి ప్రాథమిక ముసాయిదా పత్రాలు సమర్పించింది. ఈ ఇష్యూ ద్వారా రూ.6,200 కోట్లకు పైగా సమీకరించాలనుకుంటోంది.

## తల్లిదండ్రులకు బహుమతి
## ఇస్తే పన్ను చెల్లించాలా?

ఆదాయపు పన్నులో రకరకాల నియమాలు ఉంటాయి. ఒక వ్యక్తి తన సంపాదనపై ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. అయితే కొన్నింటిపై ట్యాక్స్ మినహాయింపు ఉంటుంది. మరి తల్లిదండ్రులకు ఏదైనా గిఫ్ట్ రూపంలో ఇస్తే ట్యాక్స్ చెల్లించాలా? భారతీయ సంస్కృతిలో బంధువులకు, స్నేహితులకు బహుమతులు ఇచ్చే సంప్రదాయం ఉంది. మీరు ఎవరి ఇంటికి వెళ్ళినా, ఖచ్చితంగా మీతో ఒక బహుమతి తీసుకెళ్తారు. పెళ్లిళ్లు, పుట్టినరోజులు కాకుండా ఇతర సందర్భాలలో బహుమతులు ఇస్తారు. కానీ ఆదాయపు పన్ను చట్టంలో కొన్ని షరతులు ఉన్నాయని మీకు తెలుసా? దీని కారణంగా పన్ను చెల్లింపుదారుడు అందుకున్న బహుమతులపై పన్ను మినహాయింపు పొందుతారు. బహుమతులపై ఆదాయపు పన్ను ఏ ఒక్క బహుమతిపైనా విధించదని, కానీ ఒక ఆర్థిక సంవత్సరంలో అందుకున్న మొత్తం బహుమతులపై విధిస్తారు. దీనికి సంబంధించి చాలా మంది మనసుల్లో అనేక రకాల ప్రశ్నలు తలెత్తుతాయి. ఉదాహరణకు.. నేను నా తల్లిదండ్రులకు బహుమతి ఇస్తే, నేను పన్ను చెల్లించాలా? భారతీయ ఆదాయపు పన్ను చట్టాల ప్రకారం.. ఒక వ్యక్తి తన తల్లిదండ్రులకు బహుమతి ఇస్తే సాధారణంగా ఎటువంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే, బహుమతిపై పన్ను విధించబడాలా వద్దా అని నిర్ణయించడానికి కొన్ని షరతులు, నియమాలు ఉన్నాయి. మీరు మీ తల్లిదండ్రులకు నగదు బహుమతిగా ఇస్తే, గరిష్ట పరిమితి లేదు. అది పూర్తిగా పన్ను రహితమైనది. మీరు మీ తల్లిదండ్రులకు ఏదైనా ఆస్తిని బహుమతిగా ఇస్తే అది కూడా పన్ను రహితంగా ఉంటుంది. కానీ గిఫ్ట్ డీడ్ చేయడం తప్పనిసరి. బంగారం, షేర్లు, ఆభరణాలు మొదలైన వాటికి పన్ను ఉచితం కాబట్టి మీరు వాటిని బహుమతిగా ఇవ్వవచ్చు.

# గోల్డ్ లోన్ అంత ఈజీ కాదు బాసూ..
# ఇకపై ఆర్బీఐ కఠిన నిబంధనలు.!



బంగారం అంటే కేవలం అలంకార ప్రియం మాత్రమే కాదు, ఆర్థికంగా ఆదుకునే భరోసా కూడా. సామాన్యుల నమ్మకం ఇదే. కష్టం వస్తే గోల్డ్ లోన్‌తో గట్టెక్క వచ్చు అనుకునే వాళ్లకు గడ్డు కాలం రాబోతుంది. భద్రం అని బ్యాంకుల్లో బంగారం తాకట్టు పెడితే..బ్యాంకు సిబ్బంది చేతివాటంతో అసలుకే ఎసరు వస్తోంది. బంగారం అంటే కేవలం అలంకార ప్రియం మాత్రమే కాదు, ఆర్థికంగా ఆదుకునే భరోసా కూడా. సామాన్యుల నమ్మకం ఇదే. కష్టం వస్తే గోల్డ్ లోన్‌తో గట్టెక్క వచ్చు అనుకునే వాళ్లకు గడ్డు కాలం రాబోతుంది. భద్రం అని బ్యాంకుల్లో బంగారం తాకట్టు పెడితే..బ్యాంకు సిబ్బంది చేతివాటంతో అసలుకే ఎసరు వస్తోంది. కస్టమర్లు తాకట్టు పెట్టిన బంగారాన్ని దారి మళ్లిస్తూ మోసాలకు పాల్పడిన బ్యాంకు సిబ్బంది వైనాలు ఇటీవల సంచలనం రేపాయి.మరోవైపు దేశవ్యాప్తంగా గోల్డ్ లోన్స్ అడ్డగోలుగా పెరుగుతోన్న క్రమంలో వీటన్నింటికీ కళ్లెం వేసేందుకు నిబంధనలను మరింత కఠినతరం చేసే దిశగా ఆర్‌బిఐ చర్యలు చేపట్టబోతుంది. ఏ బ్యాంక్‌కు వెళ్లినా..ఏ ఫైనాన్షియల్ ఆఫీస్‌కు వెళ్లినా గంటలో అరగంటలో గోల్డ్‌లోన్ ఇవ్వబడును అని తాటికాయంత అక్షరాలతో ఆకర్షణీయపై ప్రకటనలు కన్పిస్తాయి. లోన్ మంజూరు కావాలంటే అప్రయిజర్లే కింగ్ మేకర్లు. బంగారాన్ని పరీక్షించి.. తూకం వేసి ఎంత రుణం ఇవ్వాలో నిర్ణయిస్తారు. అక్కడే మోసాలకు తెరలేస్తోంది. పైకం కొద్దీ లోన్ మంజరు చేయడం..కొన్ని సార్లు గిల్టు నగలను తాకట్టు పెట్టి బ్యాంక్‌లను బురిడీ కొట్టించడం వంటి మోసాలు కొకొల్లుగా జరిగాయి. జరుగుతున్నాయి. ఇట్టాంటి వాటిని కట్టడి చేసేందుకు ఆర్‌బీఐ కొరడా ఝులిపించబోతుంది. లోన్ తీసుకునేది ఎవరు? తాకట్టు పెట్టే బంగారం వారిదేనా? అని ఆరా తీయడం సహా అందుకు సంబంధించిన ఆధారాలను విధిగా సమర్పించాలనే నిబంధన తీసుకురాబోతుంది ఆర్‌బీఐ. గోల్డ్ లోన్ జారీ చేయాలంటే తాకట్టు బంగారం తమదేనని వినియోగదారులు కంపల్సరీగా ఆధారాలు ఇవ్వాలి. ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ సహా కస్టమర్ల బ్యాంక్ గ్రౌండ్‌ను వెరీఫై చేసుకున్నాకే రుణాలు ఇవ్వాలని బ్యాంక్‌లకు ఆర్‌బీఐ ఆదేశాలు జారీ చేయబోతుందని తెలుస్తోంది. ఇక నుంచి ఇలా బంగారం తాకట్టు పెట్టగానే అలా రుణం జారీ చేయడం ఉండదు. ఎవరు? ఏ అవసరం కోసం లోన్ తీసుకుంటున్నారు? తాకట్టు పెట్టే బంగారం వారిదేనా? ఇలాంటి వివరాలన్నింటిని విధిగా తీసుకోవడం సహా ఏ పర్సన్ కోసం లోన్ తీసుకుంటున్నారో.. అందుకోసమే నగదు వాడుతున్నారా? లేదా ?అని చెక్ చేసేలా విధివిధానాలు రాబోతున్నాయి. గోల్డ్ లోన్ తీసుకునే వారికి 20వేలకు మించి నగదు చేతికి ఇవ్వవద్దని , 20వేలకు మించి బ్యాంక్ అకౌంట్ ద్వారా ట్రాన్సాక్షన్ జరగాలని ఇప్పటికే నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ .. ఆదేశించింది ఆర్‌బీఐ. గోల్డ్ లోన్ మంజూరు చేసే క్రమంలో బంగారం విలువ నిర్ధరణతో పాటు ప్రాసెసింగ్ రుసుములు, వడ్డీ విషయంలో వేర్వేరు పద్ధతులను ఆర్థిక సంస్థలు అనుసరిస్తున్నట్లు ఆర్‌బీఐ దృష్టికొచ్చింది. ఒకే పాన్‌కార్డుపై ఒకే ఏడాది అనేకమార్లు గోల్డ్ లోన్ చేయడం, డిఫాల్టర్లకు సమాచారం ఇవ్వకుండానే వారు తాకట్టు పెట్టిన బంగారాన్ని వేలం వేయడం వంటి అంశాలను ఆర్‌బీఐ తీవ్రంగా పరిగణించింది. వీటన్నింటిపై సెవన్‌మెన్ కమిటీని ఏర్పాటు చేసింది. 16 నెలల పాటు సదరు కమిటీ గోల్డ్ రుణాల్లో జరుగుతున్న అవకతవకలను క్షుణ్ణంగా పరిశీలించింది. కమిటీ నివేదిక ఆధారంగా గోల్డ్ లోన్స్‌పై స్పష్టమైన గైడ్‌లైన్స్ ఇవ్వాలని నిర్ణయించింది ఆర్‌బీఐ.

## కృత్రిమ మేధ ఆవిష్కరణలకు మరింత ప్రోత్సాహం



న్యూఢిల్లీ: ఇండియాఏఐ మిషన్ తొలి వార్షికోత్సవం సందర్భంగా కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గురువారం ఇండియాఏఐ కంప్యూట్ పోర్టల్, డేటా సెట్ ప్లాట్‌ఫామ్ 'ఏఐకోష'తో పాటు దేశంలో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు పలు కార్యక్రమాలను ప్రారంభించారు. ఇండియాఏఐ కంప్యూట్ పోర్టల్: ఈ వేదిక ద్వారా 18,000కు పైగా జీపీయూ (గ్రాఫిక్ ప్రాసెసింగ్ యూనిట్)లతోపాటు క్లౌడ్ స్టోరేజ్, ఇతర ఏఐ సేవలను వినియోగించుకోవచ్చు. విద్యార్థులు, స్టార్టప్‌లు, పరిశోధకులు, ప్రభుత్వ శాఖలు అందుబాటు ధరలో కంప్యూటింగ్ వనరులను ఉపయోగించుకోవడంతోపాటు దేశంలో ఏఐ మోడల్ ట్రెనింగ్, డెవలప్‌మెంట్‌ను వేగవంతం చేసేందుకు కేంద్రం ఈ మౌలిక వసతిని ప్రారంభించింది. ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత్‌లోనే అత్యంత చౌకగా గంటకు రూ.67కే జీపీయూల వినియోగ సేవలను ఈ పోర్టల్ ద్వారా అందుబాటులోకి తెచ్చామన్నారు. భారత చంద్రయాన్ మిషన్ తరహాలో చాలా తక్కువ ఖర్చుతో భారత్ సొంత ఏఐ మోడళ్లను అభివృద్ధి చేసుకోనుందని మంత్రి ఈ సందర్భంగా అన్నారు. అంతేకాదు, 3-4 ఏళ్లలో మేడ్ ఇన్ ఇండియా జీపీయూలు అందుబాటులోకి రానున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది సమగ్ర డేటాసెట్ ప్లాట్‌ఫామ్. అత్యంత నాణ్యమైన వ్యక్తిగతేతర డేటా సెట్ల వినియోగాన్ని క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం దీన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ వేదిక దేశీయ అవసరాలకు అనుగుణమైన ఏఐ మోడళ్ల అభివృద్ధిని ప్రోత్సహించేందుకు డెవలపర్లకు వనరులు, టూల్స్, నిపుణుల మార్గదర్శకత్వ సేవలను అందించనుంది. పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యాల ద్వారా దేశంలో ఏఐ ఆవిష్కరణలకు ఊతమివ్వడంతో పాటు సొంత ఏఐ ఆవరణ వ్యవస్థను అభివృద్ధి చేసే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రూ.10,371 కోట్ల బడ్జెట్‌తో ఇండియాఏఐ మిషన్‌ను ప్రారంభించింది. గత ఏడాది మార్చిలో కేంద్ర కేబినెట్ దీని ఆమోదం తెలిపింది.

# ఫైనల్‌కు వర్షం ముప్పు లేదు!
# కానీ 'టై' అయితే.. విజేతగా ఎవరు?



ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 తుది అంకానికి చేరుకుంది. మొత్తం ఎనిమిది జట్లు భాగమైన ఈ వన్డే టోర్నమెంట్లో టీమిండియా- న్యూజిలాండ్ ఫైనల్‌కు చేరుకున్నాయి. టైటిల్ కోసం దుబాయ్ వేదికగా ఆదివారం ఇరుజట్లు తలపడనున్నాయి. కాగా ఐసీసీ నాకౌట్ మ్యాచ్‌లలో కివీస్ భారత జట్టుపై మెరుగైన రికార్డు కలిగి ఉంది.

**పాతికేళ్ల క్రితం అలా**

2000లో చాంపియన్స్ ట్రోఫీ(నాడు ఐసీసీ నాకౌట్ ట్రోఫీ) తుదిపోరులో టీమిండియాపై గెలుపొంది న్యూజిలాండ్ టైటిల్ సాధించింది. అనంతరం 2019 వన్డే వరల్డ్‌కప్ సెమీ ఫైనల్లో కోహ్లి సేనను ఓడించడంతో పాటు.. 2023 వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లోనూ టీమిండియాపై గెలుపొంది ట్రోఫీని ఎగురేసుకుపోయింది. ఈ క్రమంలో సొంతగడ్డపై వన్డే వరల్డ్‌కప్-2023లో భారత్ న్యూజిలాండ్‌పై ప్రతీకారం తీర్చుకుంది. సెమీస్ మ్యాచ్‌లో కివీస్‌ను చిత్తు చేసి ఫైనల్‌కు దూసుకువెళ్లింది. ఇక తాజా చాంపియన్స్ ట్రోఫీ ఎడిషన్ గ్రూప్ దశలోనూ రోహిత్ సేనదే సాంట్నర్ బృందంపై పైచేయిగా ఉంది. గ్రూప్-'ఎ' నుంచి పోటీపడ్డ ఈ రెండు జట్లు బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లను ఓడించి సెమీస్ చేరుకున్నాయి. అయితే, గ్రూప్ దశలో ఆఖరిదైన మ్యాచ్‌లో మాత్రం టీమిండియా న్యూజిలాండ్‌ను ఓడించి టాపర్‌గా నిలిచింది. అనంతరం సెమీ ఫైనల్లో ఆస్ట్రేలియాను ఓడించి ఫైనల్ చేరగా.. న్యూజిలాండ్ సౌతాఫ్రికాను చిత్తు చేసి టీమిండియాతో ఢీకొట్టేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో పటిష్టమైన ఇరుజట్ల మధ్య ఈ పోటీ మరింత ఆసక్తికరంగా మారనుంది.

**టైటిల్ పోరు 'టై'గా మారితే పరిస్థితి ఏంటి?**

మరి ఒకవేళ సమవుజ్జీల మధ్య టైటిల్ పోరు 'టై'గా మారితే పరిస్థితి ఏంటి?.. సూపర్ ఓవర్లోనూ ఇద్దరూ సరిసమానంగా ఉంటే విజేతగా ఎవరిని నిర్ణయిస్తారు? అనే ప్రశ్నలు సగటు అభిమాని మదిలో మెదులుతున్నాయి.

మరి ఇందుకు సమాధానం ఏమిటంటే.. ఒకవేళ మ్యాచ్ 'టై' అయితే సూపర్ ఓవర్ ద్వారా ఫలితాన్ని తేల్చడం పరిపాటే. అయితే, సూపర్ ఓవర్లోనూ రెండు జట్లు సమానంగా ఉంటే.. విజేత తేలేంత వరకూ సూపర్ ఓవర్లు నిర్వహిస్తూనే ఉంటారు. 2019 వరల్డ్‌కప్ ఫైనల్ విన్నర్‌ను తేల్చిన విధానంపై విమర్శలు రాగా.. ఐసీసీ ఈ నిర్ణయం తీసుకుంది.

**అప్పట్లో వివాదం**

నాడు ఫైనల్లో న్యూజిలాండ్- ఇంగ్లండ్ మ్యాచ్‌ను 'టై' చేసుకున్నాయి. అదే విధంగా సూపర్ ఓవర్లోనూ నువ్వా-నేనా అన్నట్లు తలపడి.. మళ్లీ 'టై' చేశాయి. దీంతో బౌండరీ కౌంట్ ఆధారంగా ఇంగ్లండ్‌ను చాంపియన్‌గా నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఐసీసీ తీరుపై విమర్శలు రాగా.. ఇకపై ఐసీసీ టోర్నీల్లో ఒకవేళ మ్యాచ్ 'టై' అయితే.. విజేత తేలేంత వరకు సూపర్ ఓవర్ నిర్వహించాలనే నిర్ణయానికి వచ్చింది. ఇక దుబాయ్‌లో వర్షం ముప్పులేదు. కానీ ఒకవేళ వర్షం కారణంగా ఫైనల్ మ్యాచ్ రద్దయితే ఇరుజట్లను సంయుక్త విజేతగా ప్రకటిస్తారు. 2002లో వరణుడి కారణంగా ఫైనల్ మ్యాచ్ సాగే వీలు లేకపోవడంతో భారత్- శ్రీలంకను టైటిల్ విజేతగా ప్రకటించారు. నిజానికి అప్పుడు రెండురోజుల్లో 110 ఓవర్ల ఆట పూర్తైనా.. ఆపై కొనసాగించే పరిస్థితి లేకపోవడంతో ఇలాంటి నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది.

## ప్లేయర్ ఆఫ్ ద మంత్ నామినీగా శుభ్‌మన్ గిల్..
## రేసులో మరో ఇద్దరు స్టార్లు




ఫిబ్రవరి నెల ప్లేయర్ ఆఫ్ ద మంత్ నామినీల వివరాలను ఐసీసీ ఇవాళ (మార్చి 7) ప్రకటించింది. పురుషుల విభాగంలో టీమిండియా యువ ఆటగాడు శుభ?మన్ గిల్, న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ గ్లెన్ ఫిలిప్స్, ఆస్ట్రేలియా స్టార్ ప్లేయర్ స్టీవ్ స్మిత్ నామినేట్ అయ్యారు. మహిళల విభాగంలో అలానా కింగ్ (ఆస్ట్రేలియా లెగ్ స్పిన్నర్), అన్నాబెల్ సదర్‌ల్యాండ? (ఆసీస్ బ్యాటర్), తిసాట్యా పుత్తవోంగ్ (థాయ్‌ల్యాండ్ బౌలర్) నామినీస్‌గా నిలిచారు. ఫిబ్రవరిలో ఆయా ఫార్మాట్లలో అత్యుత్తమ ప్రదర్శనలు కనబర్చిన వారిని ఐసీసీ నామినీస్‌గా ఎంపిక చేసింది. ఓటింగ్ ఆధారంగా ప్లేయర్ ఆఫ్ ద మంత్ విజేతలను ప్రకటిస్తారు.

శుభ్‌మన్ గిల్: ఫిబ్రవరి నెలలో గిల్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఈ నెలలో అతను 100కుపైగా సగటుతో 406 పరుగులు చేశాడు. ఇంగ్లండ్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో గిల్ వరుసగా 87, 60, 112 పరుగులు చేశాడు. అనంతరం ఛాంపియన్స్ ట్రోఫీలో బంగ్లాదేశ్‌పై మరో సెంచరీ బాదాడు. ఇదే నెలలో గిల్ ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ స్థానానికి ఎగబాకాడు.

# స్పోర్ట్స్

## శ్రేయస్ అయ్యర్‌కు ప్రమోషన్



టీమిండియా స్టార్ మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌కు ప్రమోషన్ లభించనుందని తెలుస్తుంది. శ్రేయస్ బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్‌ను తిరిగి దక్కించుకోనున్నాడని సమాచారం. ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో అద్భుత ప్రదర్శనల తర్వాత బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. శ్రేయస్ గతేడాది మార్చిలో బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్‌ను కోల్పోయాడు. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో అంచనాలకు మించి రాణించినప్పటికీ బీసీసీఐ అతని కాంట్రాక్ట్‌ను పునరుద్దరించలేదు. గత మార్చిలో శ్రేయస్‌తో పాటు ఇషాన్ కిషన్ కూడా బీసీసీఐ కాంట్రాక్ట్‌ను కోల్పోయాడు. శ్రేయస్ బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ కోల్పోయాక టీమిండియాలో స్థానాన్ని కూడా చేజార్చుకున్నాడు. అయితే దేశవాలీ టోర్నీల్లో అద్భుతంగా రాణించి గోడకు కొట్టిన బంతిలా తిరిగి జట్టులో చోటు సంపాదించాడు. రీఎంట్రీలో శ్రేయస్ మరింత రెచ్చిపోయి ఆడుతున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో 4 మ్యాచ్‌లు ఆడి 79.92 స్ట్రయిక్‌రేట్‌తో 195 పరుగులు చేశాడు. శ్రేయస్ ప్రదర్శనల ఆధారంగా టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీలో అజేయంగా ఫైనల్‌కు చేరింది. ఈ టోర్నీలో శ్రేయస్ జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు అత్యంత కీలకమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. మొదటి బ్యాటింగ్‌తో పాటు ఛేదనలోనూ సత్తా చాటాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో నిరాశపరిచిన (17 బంతుల్లో 15) శ్రేయస్.. ఆతర్వాత చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో (67 బంతుల్లో 56) మెరిశాడు. చివరి గ్రూప్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై మరో హాఫ్ సెంచరీ చేసిన శ్రేయస్.. ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్లో విరాట్ కోహ్లితో కలిసి కీలక ఇన్నింగ్స్ (45) ఆడి భారత విజయంలో ప్రధానపాత్ర పోషించాడు. ఈ ప్రదర్శనల తర్వాత శ్రేయస్‌కు ఎందుకు సెంట్రల్ కాంట్రాక్ట్ ఇవ్వకూడదని చర్చ మొదలైంది. దీంతో బీసీసీఐ శ్రేయస్‌కు తిరిగి సెంట్రల్ కాంట్రాక్ట్ ఇచ్చి గౌరవించుకోవాలని భావిస్తుంది. బీసీసీఐ మరికొద్ది రోజుల్లో అధికారికంగా సెంట్రల్ కాంట్రాక్ట్ ఆటగాళ్ల జాబితాను ప్రకటించనుంది. సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలోకి కొత్తగా వరుణ్ చక్రవర్తి వచ్చే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే, ప్రస్తుతం జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా ఫైనల్‌కు చేరిన విషయం తెలిసిందే. సెమీస్‌లో ఆసీస్‌ను మట్టికరిపించిన భారత్ తుది సమరానికి అర్హత సాధించింది. మరోవైపు న్యూజిలాండ్ సెమీస్‌లో సౌతాఫ్రికాను చిత్తు చేసి తుది పోరుకు అర్హత సాధించింది. భారత్, న్యూజిలాండ్ మధ్య ఫైనల్ మ్యాచ్ ఈనెల 9వ తేదీన దుబాయ్ వేదికగా జరుగనుంది. భారతకాలమానం? ప్రకారం ఈ మ్యాచ్ మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో భారత్, న్యూజిలాండ్ తలపడటం ఇది రెండో సారి. 2000 ఎడిషన్‌లో ఇరు జట్లు ఎదురెదురుపడగా.. న్యూజిలాండ్ భారత్‌ను ఓడించి తమ తొలి ఐసీసీ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ ఇరు జట్లు ఇనాగురల్ డబ్ల్యూటీసీ ఫైనల్లోనూ (2019-2021) తలపడ్డాయి. ఈసారి కూడా న్యూజిలాండ్ భారత్‌ను ఓడించి తమ రెండో ఐసీసీ టైటిల్‌ను ఎగరేసుకుపోయింది.

## రూ.16 కోట్ల విలువైన..
## 4 లగ్జరీ ఫ్లాట్‌లను అమ్మేసిన ప్రియాంక చోప్రా!

బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా జోనస్ ముంబైలోని ఆంధేరి వెస్ట్‌లో ఉన్న తన నాలుగు లగ్జరీ ఫ్లాట్‌లను రూ. 16.17 కోట్లకు అమ్మేసింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్తలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ఇక ప్రియాంక అమ్మిన అపార్ట్‌మెంట్‌లు లోఖండ్‌వాలా కాంప్లెక్స్‌లోని ఒబెరాయ్ స్కై గార్డెన్స్‌లో ఉండగా.. ఇందులో మూడు ఫ్లాట్‌లు 18వ అంతస్తులో, ఒకటి 19వ అంతస్తులో ఉన్నట్లు సమాచారం. ఇక ప్రియంకా చోప్రా మార్చి 03న ఈ ప్లాట్‌లను అమ్మినట్లు ఆర్కిటెక్చరల్ డైజెస్ట్ ఇండియా అనే సంస్థ వెల్లడించింది. ముంబైలోని సంపన్నుల కుటుంబం అయిన సచ్‌దేవ కుటుంబ సభ్యులు ఈ ఫ్లాట్‌లను కోనుగోలుచేసినట్లు తెలుస్తుంది. 18వ అంతస్తులో ఉన్న మొదటి మూడు ఫ్లాట్‌లను వరుసగా.. రూ. 3.45 కోట్లు, రూ. 2.85 కోట్లు, రూ. 3.52 కోట్లకు అమ్మిన ప్రియాంక 19వ అంతస్తులో ఫ్లాట్‌ని రూ.6.35 కోట్లకు అమ్మింది. ఇక ఈ నాలుగు ప్లాట్‌లకు సంబంధించి స్టాంప్ డ్యూటీ మొత్తం రూ. 83 లక్షలు చెల్లించినట్లు సమాచారం. బాలీవుడ్‌లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలుగు వెలిగిన ప్రియాంక అనంతరం హాలీవుడ్‌కి షిఫ్ట్ అయ్యింది. అయితే హాలీవుడ్ సింగర్ అయిన్ నిక్ జోనస్‌ని 2018లో వివాహం చేసుకున్న అనంతరం అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లోనే సెటిల్ అయ్యింది ప్రియాంక. అయితే తాను అమెరికాలో ఉన్న కూడా ఇండియాలో తన బిజినెస్‌ను అప్పుడప్పుడు చూసుకోవడానికి వస్తూ ఉంటుంది. 2023లో కూడా ప్రియాంక ఆంధేరిలో ఉన్న తన రెండు పెంట్ హౌజ్‌లతో పాటు ఒక కమర్షియల్ ప్రాపర్టీని రూ. 13 కోట్లకు అమ్మివేసింది. సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం ఈ భామ తెలుగు చిత్రంలో నటిస్తుంది. ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా వస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ ఒడిషాలో జరుపుకుంటుంది.



## 'జాక్' ఫస్ట్ సింగిల్ వచ్చేసింది

బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ నటిస్తున్న చిత్రం 'జాక్ – కొంచెం క్రాక్'. ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. 'పాబ్లో నెరుడా' అంటూ హుషారుగా సాగే ఈ ఫస్ట్ సింగిల్‌ను వనమాలి రచించారు. అచ్చు రాజమణి బాణీ ఎంతో క్యాచీగా ఉంది. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ అట్రాక్షన్‌గా నిలిచింది. బెన్నీ దయాల్ వాయిస్ అద్భుతంగా కుదిరింది. సిద్ధు జొన్నలగడ్డకు జోడిగా ఈ చిత్రంలో వైష్ణవి చైతన్య నటించారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్ మీద బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు.



## స్టేజ్ మీద హీరోయిన్ అసహనం

ఈ నెలలో రిలీజవుతున్న క్రేజీ చిత్రాల్లో 'దిల్ రుబా' ఒకటి. 'క' లాంటి సూపర్ హిట్ తర్వాత కిరణ్ నటించిన చిత్రం కావడంతో దీనిపై మంచి అంచనాలే ఉన్నాయి. మార్చి 14న ఈ చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో ఈ రోజే ట్రైలర్ లాంచ్ చేసింది చిత్ర బృందం. దానికి మంచి స్పందనే వస్తోంది. 'అర్జున్ రెడ్డి'ని పోలిన క్యారెక్టరైజేషన్‌తో కిరణ్ ఆకట్టుకున్నాడు. హీరోయిన్ రుక్సర్ థిల్లాన్ కూడా మెప్పించింది. ఐతే ఈ సినిమా ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో రుక్సర్ స్టేజ్ మీద మాట్లాడిన మాటలు చర్చనీయాంశం అయ్యాయి. ఈ ఈవెంట్లో కొందరు తనను అభ్యంతరకర రీతిలో ఫొటోలు తీయడం ఆమెకు నచ్చలేదు. ఈ విషయం మీద కొంచెం అసహనంతోనే మాట్లాడింది రుక్సర్. తాను అన్ కంఫర్టబుల్‌గా ఉన్నానని చెప్పినా వినకుండా కొందరు ఫొటోలు తీసినట్లు రుక్సర్ వెల్లడించింది. స్టేజ్ మీద టీంతో కలిసి ఫొటోలకు ఫోజులు ఇచ్చినా సరే.. కొందరు మాత్రం అభ్యంతరకర యాంగిల్స్‌లో ఫొటోలు తీశారని రుక్సర్ తెలిపింది. ఇది గమనించి తాను వారించానని.. చాలా మంచిగానే వాళ్లకు ఫొటోలు తీయొద్దని చెప్పానని.. అయినా ఆగకుండా ఫొటోలు తీశానని రుక్సర్ తెలిపింది. 'దిల్ రుబా'లో ప్రేమ గురించి ఎంతో బాగా చెప్పిన సినిమా అని.. తాను కూడా అందరితో ప్రేమగానే మాట్లాడతానని.. అయినా సరే వద్దని వారించినా వినకుండా ఫొటోలు తీయడం ఏంటని రుక్సర్ ఆవేదన వ్యక్తం చేసింది.




### రెడ్ డ్రెస్‌లో శృతిహాసన్..
## ఈ బ్యూటీ అందాలకు ఫిదా అవ్వాల్సిందే!

అందాల ముద్దుగుమ్మ, స్టార్ సీనియర్ హీరో కుమార్తె శృతిహాసన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అనగనగా ఓ ధీరుడు సినిమాతో చిత్రపరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ ముద్దుగుమ్మ, అనతికాలంలోనే స్టార్ స్టేటస్ అందుకుంది. ఈ మూవీ తర్వాత శృతిహాసన్ చేసిన ప్రతీ సినిమా హిట్ అందుకుంది. ముఖ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన గబ్బర్ సింగ్ సినిమాలో నటించి ఈ బ్యూటీ మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడుకు అనేక అవకాశాలు వచ్చాయి. ముఖ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన గబ్బర్ సింగ్ సినిమాలో నటించి ఈ బ్యూటీ మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడుకు అనేక అవకాశాలు వచ్చాయి. వచ్చిన ప్రతి ఆఫర్‌ను అందిపుచ్చుకొని, స్టార్ హీరోయిన్‌గా టాలీవుడ్‌నే షేక్ చేసింది ఈ బ్యూటీ. ఇక రీసెంట్‌గా ప్రభాస్ సలార్ మూవీలో నటించి పాన్ ఇండియా స్టార్ అయిపోయింది. ప్రస్తుతం ఈ అమ్మడు నాలుగు సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ బ్యూటీ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ వరస ఫొటో షూట్స్‌తో తన అభిమానుల మనసు దోచేస్తుంటుంది. తాజాగా ఈ చిన్నది రెడ్ కలర్ డ్రెస్‌లో తన అందాలతో కుర్రకారుకు విందు భోజనం పెట్టింది. ఎప్పుడూ, ఎక్కువగా బ్లాక్ డ్రెస్‌లో కనిపించే ఈ బ్యూటీ. తాజాగా రెడ్ కలర్ డ్రెస్‌లో పలు ఫొటోలకు ఫోజులిచ్చింది. అందులో శృతిహాసన్ చాలా అందంగా కనిపించింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక నటనతోనే కాకుండా శృతిహాసన్ సింగర్‌గా కూడా తన సత్తాచాటుతోంది. చాలా సినిమాల్లో ఈ బ్యూటీ పాటలు పాడి, తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.





## రంగస్థలం జంట రిపీట్ ?

బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న ఆర్సి 16 షూటింగ్ శరవేగంగా జరుగుతుండటంతో సుకుమార్ తో ప్లాన్ చేసుకున్న ఆర్సి 17 పనులు వేగవంతం చేశారు. ప్రస్తుతం క్యాస్టింగ్ మీద దృష్టి పెట్టిన టీమ్ హీరోయిన్ గా ఎవరిని తీసుకోవాలనే దానిమీద మల్లగుల్లాలు పడుతోందని సమాచారం. ఒక ఆప్షన్ గా సమంత పేరుని పరిశీలిస్తున్నట్టు తెలిసింది. ఈ ముగ్గురి కాంబోలో రంగస్థలం ఎంత పెద్ద బ్లాక్ బస్టరో మళ్ళీ చెప్పనక్కర్లేదు. చిట్టిబాబు, రామలక్ష్మి కెమిస్ట్రీని క్లాసు మాస్ తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేశారు. ఆ మాటకొస్తే ఈ జంటను మరిపించే మేజిక్ మరో దర్శకుడు చరణ్ కు ఇవ్వలేదు. అందుకే సామ్ అయితే ఎలా ఉంటుందనే కోణంలో సుకుమార్ సీరియస్ గా ఆలోచిస్తున్నారట. కాకపోతే సినిమాలు చేయడం తగ్గించేసిన సమంత బ్రాండ్ ప్యాన్ ఇండియా స్థాయిలో ఏ మేరకు ఉపయోగపడుతుందనేది విశ్లేషించుకోవాలి. పుష్పలో ఐటెం సాంగ్, సిటాడెల్ వెబ్ సిరీస్ ద్వారా పాపులారిటీ విషయంలో సామ్ ముందంజలోనే ఉంది కానీ ప్రస్తుతం కథల ఎంపికలో ఆచితూచి అడుగులు వేస్తోంది. ఒకవేళ నిజంగా సుకుమార్ అడిగితే మాత్రం నో అనకపోవచ్చు. ప్రస్తుతానికీ వార్త చక్కర్లయితే కొడుతోంది కాబట్టి సుకుమార్ మనసులో ఎవరున్నారో ఆయనగా చెబితే తప్ప ఇప్పట్లో బయటికి రాదు. మరో ఆప్షన్ గా రష్మిక మందన్నని చూస్తున్నారట కానీ ఎంతమేరకు నిజమవుతుందో చెప్పలేం. ఇప్పటికైతే సుకుమార్ తన టీమ్ తో కలిసి స్క్రిప్ట్ పనుల్లో బిజీగా ఉన్నాడు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com